## The Truths about Jesus (A)

### యేసు (అలైహి) ఒక దైవప్రవక్త

అవును! ముమ్మాటికీ ఆయన ఓ దైవప్రవక్త. గొప్ప దైవసందేశహరులు. ప్రజలు ఆయన గురించి ఏవేవో ఊహించుకున్నారు. లేనిపోని అసత్యాలు సృష్టించారు. నామమాత్రపు అనుయాయులు ఆయన స్థానాన్ని ఆకాశాలకు ఎత్తేస్తే.... ఆయనంటే గిట్టనివారు ఆయన స్థాయిని పాతాళానికి దిగజార్చారు. నిజానికి ఈ రెండూ అతివాదాలే. ఈ రెండింటికి నడుమ ఓ మధ్యే మార్గం ఉంది. అదే ఇస్లాం మార్గం.

Shanti Margam Publication
# 16-2-867/10, Akbar Bagh, Sayeedabad, Hyder
Cell : 9676144697,
E-mail: shantimargam@gmail.com www.islam



# యేసు జీవిత సత్యాలు

శాంతిమార్గం పబ్లికేషన్ ట్రస్ట్, హైదరాబాద్

THE TRUTHS ABOUT JESUS (A)
(Telugu)

# ఖుర్ఆన్ చెబుతున్న
# యేసు జీవిత సత్యాలు

సంకలనం:
హాఫిజ్ ఎస్.ఎమ్. రసూల్ షర్ఫీ
ముహమ్మద్ హమ్మాద్ ఉమరీ

ధార్మిక సందేహాలకై సంప్రదించండి
9949455740

శాంతిమార్గం పబ్లికేషన్స్ ట్రస్ట్
హైదరాబాద్

https://teluguislam.net

- Book Name : **The Truths About Jesus (A)** (Telugu)
- Prepared : S.M. Rasool Sharfi
  Muhammad Hammad Omari
- Revised : Manzoor Ahmed Omari
- 2nd Edition : March, 2012
- Copies : 2000
- Hadya (వెల) : Fee Sabeelillah (ఉచితం)
- Publisher : **Shanti Margam Publication Trust**
  # 16-2-867/10, Akbar Bagh,
  Sayeedabad, Hyderabad-500 059
  Cell : 9676144697, 7386785012
  E-mail: shantimargam@gmail.com
  www.islamintelugu.com




# ముందు మాట

ప్రపంచ మానవులకు సన్మార్గం చూపటానికి సర్వ సృష్టికర్త అల్లాహ్ పంపిన చిట్టచివరి ఆకాశగ్రంథమే దివ్య ఖుర్ఆన్. దీని అవతరణ ముఖ్య లక్ష్యం మానవులందరికీ ధర్మ జ్యోతిని పంచటం. మానవులందరికీ సన్మార్గాన్ని, స్వర్గానికిపోయే దారిని చూపటం. సత్యం – అసత్యం, ధర్మం – అధర్మం, సన్మార్గం – దుర్మార్గం.... ఇలా ప్రతిదానిలో మంచీ చెడులను స్పష్టంగా వేరుపరచే గీటురాయి ఈ దివ్య ఖుర్ఆన్.

యేసు (అల్లాహ్ ఆయనపై శాంతిని కురిపించు గాక!) ఓ గొప్ప దైవప్రవక్త. ఆయన ఆకాశలోకాలకు వెళ్ళిపోయిన కాలం నుంచే క్రైస్తవ ప్రపంచంలో ఆయన కనుమరుగవటం గురించి ఎన్నో అపోహలు అవాస్తవాలు చెలామణిలోకి వచ్చాయి. యేసు (ఈసా) ప్రవక్త (అ దివ్య లోకాలకు తరలివెళ్ళిన తొలినాటి నుంచే క్రైస్తవులు సందేహాస్పద అవిశ్వాసాలకు లోనై ఉన్నారు.

మరోవైపు ప్రస్తుత బైబిలు గ్రంథం –

యూద, క్రైస్తవ మత పెద్దలు పదే పదే చేస్తూ వచ్చిన సవరణలకూ చర్చీ వ్యవస్థ మాటిమాటికీ చేపడుతూ వచ్చిన మార్పులు చేర్పులకు

★ *ఈసా ప్రవక్త (ఆయనపై అల్లాహ్‌శాంతి కురుయు గాక!)ను మన తెలుగు నాట 'యేసు'గా వ్యవహరిస్తున్నారు.*

https://teluguislam.net

గుర్రై ఏనాడో తన వాస్తవిక రూపాన్ని కోల్పోయింది. కనుక అలనాటి తౌరాతు , ఇంజీలు గ్రంథాలకు ఇక అది ప్రతిరూపం కానేకాదు. మరి అలాంటి సమయంలో-

ఇటు యేసు (ఈసా) గురించి ఎన్నో విషయాల్లో విభేదాలకు, అనుమానాలకు లోనై ఉన్న క్రైస్తవ సోదరులకూ, అటు ప్రపంచ మానవులందరికి కూడా-యేసుకు పూర్వం జరిగిన సంఘటనల దగ్గరి నుంచి, ఆయన పుట్టుకను, ప్రవక్త పదవీ బాధ్యతలను, సందేశ ప్రచారాన్ని, చివరకు ఆయన కనుమరుగవటాన్ని గురించి విపులంగా, ప్రామాణికంగా తెలియజేసే దైవ గ్రంథం ఈనాడు దివ్య ఖుర్ఆన్ ఒక్కటే.

నిర్మల మనసుతో సత్యాన్ని అన్వేషించే ప్రతి వ్యక్తికీ దివ్య ఖుర్ఆన్ గ్రంథంలో సన్మార్గం ఉంది. అటువంటి సన్మార్గం వైపు పాఠకులకు మార్గదర్శకత్వం అందించాలన్న సత్‌సంకల్పంతో రూపొందించబడినదే ఈ చిరు పుస్తకం.

మరి దివ్యఖుర్ఆన్ చిలికించే ఆ సత్యామృతాన్ని ఆస్వాదించటానికి అందరూ సమాయత్తమే కదా?!

**- ప్రకాశకులు**

---

* *దైవప్రవక్త మోషే (మూసా) ప్రవక్త (అ)పై అవతరించిన దివ్య గ్రంథం.*

** *దైవప్రవక్త ఈసా (యేసు) ప్రవక్త (అ)పై అవతరించిన దివ్య గ్రంథం.*



## విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | ఆయన ఎవరు? | 7 |
| 2. | దైవప్రవక్తల పుట్టుక పరమార్థం | 12 |
| 3. | యేసు వంశావళి | 25 |
| 4. | ఈసా (యేసు) ప్రవక్త పుట్టుపూర్వోత్తరాలు | 30 |
| 5. | శుభవార్తలు | 42 |
| 6. | జననం | 47 |
| 7. | ఇది అద్భుతమైతే అది మహా అద్భుతం కదా! | 57 |
| 8. | దైవప్రవక్తగా..... | 61 |
| 9. | మోషే ప్రవక్తకు-ముహమ్మద్ (స)కు సంధానకర్త | 64 |
| 10. | "అహ్మద్.....నా తర్వాత రాబోయే ప్రవక్త" | 68 |
| 11. | సహచరులు, మద్దతుదారులు (హవారీలు) | 70 |
| 12. | మహిమలు, అనుగ్రహాలు | 74 |
| 13. | గత ప్రవక్తల మార్గంలోనే | 81 |


https://teluguislam.net

| | | |
|---|---|---|
| 14. | యేసు చనిపోలేదు, చంపబడనూ లేదు | 85 |
| 15. | శిలువ | 89 |
| 16. | ప్రళయానికి పూర్వం మళ్ళీ వస్తారు | 93 |
| 17. | యేసు ప్రవక్త బోధించని క్రైస్తవ వైరాగ్యం... | 98 |
| 18. | యూదుల, క్రైస్తవుల అనాలోచిత మాటలు... | 102 |
| 19. | మనుషులు కల్పించే కల్లబొల్లి మాటల నుంచి... | 107 |
| 20. | నిజ ప్రభువు అల్లాహ్ మాత్రమే | 112 |
| 21. | యేసు ప్రవక్త స్వయంగా ప్రకటిస్తారు | 115 |
| 22. | క్రైస్తవులకు అల్లాహ్ హితబోధ | 120 |
| 23. | ముగింపు | 130 |
| 24. | సమాచార మార్గం | 134 |


◆ ◆ ◆



# 1

# ఆయన ఎవరు?

దేవుడా..................?

దేవుని కుమారుడా.......?

మరి ఇంతకీ ఎవరు ఆయన?

దైవప్రవక్తా.....?!

https://teluguislam.net

## యేసు ఒక దైవప్రవక్త

అవును. ముమ్మాటికీ ఆయన ఓ దైవప్రవక్త. గొప్ప దైవ సందేశ హరులు. ప్రజలు ఆయన గురించి ఏవేవో ఊహించుకున్నారు. లేనిపోని అసత్యాలు సృష్టించారు.

ఒకవైపు క్రైస్తవులు - ఆయన దేవుడనీ, దైవకుమారుడనీ, పాపు లను రక్షించటానికి దివి నుంచి దిగి వచ్చిన సాక్షాత్ దైవస్వరూపుడని అంటూ ఆయన్ను పొగడటంలో హద్దులు దాటిపోయారు. మరో వైపు యూదులు ఆయన ఒక కల్లోల కారకుడనీ, బూటకపు ప్రవక్త అనీ, ఆయన తల్లి వ్యభిచారిణి అని అంటూ ఆయన గురించి నీచాతి నీచమైన అసత్యాలను ప్రచారం చేశారు. (ఈ మాటలు మా నోట అనవలసి వస్తున్నందుకు అల్లాహ్‌ను పదే పదే క్షమా పణలు వేడుకుంటున్నాం.)

నామమాత్రపు అనుయాయులు యేసు స్థానాన్ని ఆకాశాలకు ఎత్తేస్తే...... ఆయనంటే గిట్టనివారు ఆయన స్థాయిని పాతాళానికి దిగజార్చారు.

నిజానికి ఈ రెండూ అతి వాదాలే. ఈ రెండింటికి నడుమ ఓ మధ్యే మార్గం ఉంది. అదే ఇస్లాంమార్గం. యూద, క్రైస్తవ అతివాదా లకు శాశ్వత పరిష్కారం అది.

ఆ పరిష్కార మార్గాన్ని పాఠకుల ముందు తేటతెల్లం చేయటమే ఈ పుస్తకం ప్రధాన ఉద్దేశం.



## ఏకతాటిపై నడుద్దాం

యూదులు, క్రైస్తవులు ఒకప్పుడు ఆకాశ గ్రంథాలను అందిపుచ్చు కున్న అదృష్టవంతులు. అయితే వారు ధర్మంలోని ఎన్నో విషయాల్లో భేదాభిప్రాయాలకు లోనయ్యారు. చివరికి వివిధ వర్గాలుగా, తెగలుగా చీలిపోయారు. వారి విశ్వాసాలు కూడా పరస్పరం భిన్నంగా తయారయ్యాయి. ఇటు యూదులు యేసు (ఆయనపై అల్లాహ్‌శాంతి వర్షించుగాక!)ను తెగనాడుతుంటే, అటు క్రైస్తవులు యేసు (అలైహిస్సలాం)ను పొగడటంలో హద్దులు దాటి వ్యవహ రించసాగారు. యేసును దేవునిగా, దేవుని కుమారునిగా ఖరారు చేయటానికి కూడా క్రైస్తవులు వెనుకాడలేదు. అలాంటి పరిస్థితిలో దివ్యఖుర్‌ఆన్ ఆ విషయాలలోని నిజానిజాలను విడమరచి చెప్పింది. దివ్యఖుర్‌ఆన్ వివరించిన ఆ వాస్తవాలను గనక అందరూ ఒప్పు కుంటే, ప్రజల మధ్య గల సిద్ధాంత విభేదాలన్నీ సమసిపోయి ప్రజలంతా ఏకతాటిపై రావటానికి అవకాశం వుంది. దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఏమని ప్రకటించాడో చూడండి:

https://teluguislam.net

**నిశ్చయంగా ఈ ఖుర్‌ఆన్ (వాక్యాలు) ఇస్రాయీలు వంశీయులకు (యూదులకు, క్రైస్తవులకు) వారు విభేదించుకునే ఎన్నో విషయాలను (ఉదా: దైవప్రవక్త యేసు జననం, ఆయన దైవప్రవక్తగా ఎన్నికవటం, ఆయన జీవితపు చివరి దశ అనగా ఆయన శిలువ వేయబడ్డారా లేక ఆకాశాలకు ఎత్తుకోబడ్డారా మొదలగు విషయాల్లోని వాస్తవికతను గురించి) విడమరచి చెబుతున్నవి. ఇంకా నిస్సందేహంగా ఈ ఖుర్‌ఆన్ విశ్వాసుల కొరకు మార్గదర్శిగానూ, కారుణ్యంగానూ ఉన్నది.**

***(ఖుర్‌ఆన్ 27 : 76, 77)***

అంటే, రాబోయే ఈ వాక్యాలను గనక బాగా చదివి అర్థం చేసుకుంటే క్రైస్తవులకు – యూదులకు మధ్యగల విభేదాలు సమసిపోయి, వారంతా ఏకతాటిపైకి వచ్చి సత్యమార్గంలో కలిసి ముందుకు నడవగలరు. ఈ లోకంలో ప్రజలకు సన్మార్గం చూపించటానికి జన్మించిన ప్రవక్త యేసు ఒక్కరే కాదు. ఆయన లాంటి వేలాది మంది ప్రవక్తలు ఈ భూప్రపంచంలోని వివిధ భాగాల్లో, వివిధ ప్రదేశాల్లో, వివిధ యుగాల్లో జన్మించారు. వారందరి జీవిత



చరిత్రలను వీలైనంత మటుకు అర్థం చేసుకుంటేనేగాని యేసు ప్రవక్త గురించిన వాస్తవాలు మనకు బోధపడవు.

మహోన్నతమైన యేసు ప్రవక్త స్థానాన్ని అర్థం చేసుకోవటానికి, అసలు ఆయన దేవుడా? దేవుని కుమారుడా? దేవుడు పంపిన దూతా? అనే విషయాన్ని నిర్ణయించటానికి ఖుర్‌ఆన్ చూపించే అత్యంత సముచితమైన విధానం ప్రవక్తల పరంపరను అర్థం చేసుకోవటం. ఆ క్రమంలోనే మనం ఈ విషయాన్ని కూలంకషంగా చదవబోతున్నాం. ముందుగా అసలు ప్రవక్తల పుట్టుక ప్రధాన లక్ష్యం ఏమై వుంటుందో తెలుసుకుందాం.

https://teluguislam.net

# ౨

# దైవప్రవక్తల పుట్టుక పరమార్థం

దైవప్రవక్తలు ఎప్పుడు, ఎందుకు పుట్టారు? ఈ లోకానికి అసలు మొత్తం ఎంతమంది ప్రవక్తలు వచ్చారు? దైవ ప్రవక్తల ప్రధాన లక్షణం ఏమై వుంటుంది? ప్రవక్తలందరి ప్రబోధనలు ఒక్కటేనా లేక ఒక్కొక్కరు ఒక్కో ధర్మాన్ని బోధించారా? ప్రవక్తల పట్ల మన విధి బాధ్యతలేమిటి? ప్రవక్తలు ఇహలోకంలో దేవుని అవతారాలా? మొదలగు ప్రశ్నలకు సమాధానాలే రాబోయే పేజీలు.



## ప్రవక్తలు ఎందుకు వస్తారు?

ప్రవక్తలు తమకు తాముగా అవతరించేవారు కారు. ప్రపంచంలో అలాంటి అవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు అల్లాహ్ స్వయంగా ప్రవక్తలను పుట్టిస్తాడు. ప్రవక్తలు ఈ లోకంలోకి రావటానికి అతి ముఖ్య కారణం ప్రజలను ఏక దైవారాధనా (తౌహీద్) మార్గంలో నడిపింపజేయటం. దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఏమంటున్నాడో చూడండి:

**మేము ప్రపంచంలోని ప్రతి మానవ సముదాయంలోనూ ప్రవక్తలను పుట్టించాము. వారి ద్వారా (ప్రజలకు), "అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించండి. ఆయన తప్ప ఇతరత్రా మిథ్యా దైవాలకు దూరంగా ఉండండి" అని బోధపరచాము.**

***(ఖుర్‌ఆన్ 16 : 36)***

**ఆ తరువాత అల్లాహ్ కొందరికి సన్మార్గం చూపాడు. మరికొందరిపై అపమార్గం రూఢీ అయిపోయింది. ధిక్కరించిన వారికి పట్టిన గతేమిటో మీరు స్వయంగా భువిలో తిరిగి చూడండి.**

***(ఖుర్‌ఆన్ 16 : 36)***

భూమి పుట్టింది మొదలు ఈనాటి వరకు ప్రపంచానికి ఏ ప్రవక్త వచ్చినా ఆయన నెరవేర్చిన బాధ్యత అదే, ప్రజలకు అల్లాహ్

https://teluguislam.net

సందేశాన్ని చేరవేయటం. కాలగమనంలోని ప్రతి యుగంలోనూ, మానవ సముదాయాలు నివాసం ఏర్పరచుకున్న ప్రతి ప్రాంతం లోనూ ఈ ప్రవక్తల పరంపర ఇలానే కొనసాగుతూ వచ్చింది.

## లెక్కలేనంత మంది ప్రవక్తలు వచ్చారు

వాస్తవం ఏమిటంటే మానవులకు సన్మార్గం చూపించటం కోసం ఎంతోమంది ప్రవక్తలను అల్లాహ్ ఈ లోకంలోకి పంపాడు. అయితే దివ్య ఖుర్ఆన్‌లో 24 లేక 25 మంది ప్రవక్తల పేర్లు, వారి జీవిత సంఘటనలు మాత్రమే ప్రస్తావనకు వచ్చాయి. వారి పేర్లు ఇవి: 1. ఆదం (ఆదాము) 2. ఇద్రీస్ (హానోకు) 3. నూహ్ (నోవహు) 4. హూద్ 5. సాలిహ్ 6. ఇబ్రాహీం (అబ్రహాము) 7. లూత్ (లోతు) 8. ఇస్మాయీల్ (ఇష్మాయేలు) 9. ఇస్‌హాఖ్ (ఇస్సాకు) 10. యాకూబ్ (యాకోబు) 11. యూసుఫ్ (యోసేపు) 12. అయ్యూబ్ (యోబు) 13. షుఐబ్ 14. మూసా (మోషే) 15. హారూన్ (అహ్రోను) 16. యూనుస్ (యోనా) 17. దావూద్ (దావీదు) 18. సులైమాన్ (సొలోమోను) 19. ఇల్‌యాస్ (ఏలియా) 20. అల్ ఎసా (ఎలీషా) 21. జకరియ్యా (జెకరియా) 22. యహ్యా (యోహాను) 23. ఈసా (యేసు) 24. (చాలా మంది విద్వాంసుల ప్రకారం) జుల్ కిఫ్ల్ 25. ముహమ్మద్ (ఆయనపై,



ఇతర ప్రవక్తలందరిపై అల్లాహ్ యొక్క శాంతీ కారుణ్యాలు కురియుగాక!)

ప్రవక్తలందరిలో చిట్టచివరి ప్రవక్త ముహమ్మద్ (స). దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్ ముహమ్మద్ ప్రవక్త (స)ను సంబోధిస్తూ ఇలా చెప్పాడు:

**(ఓ ప్రవక్తా, ముహమ్మద్!) నీకు పూర్వం గతించిన ఎంతో మంది ప్రవక్తల వృత్తాంతాలను మేము నీకు తెలియజేశాము. మరెంతో మంది ప్రవక్తల వృత్తాంతాలను నీకు తెలుపలేదు.**
***(ఖుర్ఆన్ 4 : 164)***

మొత్తానికి ప్రవక్తల పరంపర అంతిమ దైవప్రవక్త ముహమ్మద్(స) రాకతో పరిసమాప్తం అయింది. అయనకు పూర్వం వచ్చిన ప్రవక్తల సంఖ్య అసలు ఎంత? అన్నది కేవలం అల్లాహ్‌కే తెలుసు – వేరెవరికీ తెలియదు.

## గత ప్రవక్తలను ధృవీకరించారు, రాబోయే ప్రవక్త గురించి చెప్పారు

ప్రపంచంలో పుట్టిన ప్రతి ప్రవక్త కలిగివున్న ప్రధాన లక్షణం ఇది. ప్రవక్తల పరంపర ఒక గొలుసు లాంటిది. అందులోని ప్రతి కడియం ఇరుప్రక్కల ఉండే కడియాలతో బాగా గట్టిగా కలపబడి వుంటుంది. అలాగే ఈ లోకానికి వచ్చే ప్రతి ప్రవక్త ముందుగా

https://teluguislam.net

తనకు పూర్వం వచ్చిన ప్రవక్తలను నమ్ముతారు. వారంతా సత్యప్రవక్తలని చెబుతారు. ఆ తర్వాత చివర్లో తమ తదనంతరం మళ్ళీ ప్రవక్తలు రానున్నారా లేదా? ఒకవేళ రానున్నట్లయితే వారి విధివిధానాలు ఎలా వుంటాయి? మొదలగువాటి గురించి సూచనలు చేస్తారు.

దివ్య ఖుర్ఆన్‌లోని ఆలి ఇమ్రాన్ (3వ) సూరా 81వ ఆయతులో చెప్పబడినట్లు ప్రవక్తలు పరస్పరం ధృవీకరించుకుంటారు. సహకరించుకుంటారు. వారి తరువాత వచ్చే ప్రవక్తలను వారు విశ్వసిస్తారు. ఇది ప్రవక్తల ఆనవాయితి. పైగా ఇలా చేయవలసిందేనని అల్లాహ్ తన ప్రవక్తలందరి నుంచి ఆత్మల లోకంలో వాగ్దానం కూడా తీసుకొని ఉన్నాడు. ఆలి ఇమ్రాన్ సూరాలో ఏం చెప్పబడిందంటే,

**అల్లాహ్ (తన) ప్రవక్తల నుండి వాగ్దానం తీసుకుంటూ, "నేను మీకు గ్రంథాన్ని, వివేకాన్ని ఇచ్చిన తరువాత (మిమ్మల్ని ప్రపంచంలో నా ప్రవక్తలుగా నియమించిన తరువాత) మిమ్మల్ని, మీ వద్ద ఉన్న దాన్ని సత్యమని ధృవీకరించే ప్రవక్త మీ వద్దకు వస్తే మీరు తప్పకుండా అతన్ని విశ్వసించాలి, అతనికి సహాయపడాలి" అని చెప్పాడు. తరువాత అల్లాహ్, "ఈ విషయాన్ని**



**మీరు ఒప్పుకుంటున్నారా? నేను మీపై మోపిన బాధ్యతను స్వీకరిస్తున్నారా?" అని ప్రవక్తలను ప్రశ్నించగా, "మేము ఒప్పుకుంటున్నాము" అని అందరూ అన్నారు. "మరయితే దీనికి మీరు సాక్షులుగా ఉండండి. మీతోపాటు నేనూ సాక్షిగా ఉంటాను" అని అల్లాహ్ అన్నాడు. *(ఖుర్ఆన్ 3 : 81)***

దివ్యఖుర్ఆన్ గ్రంథంలో అల్లాహ్ ముహమ్మద్ (స)కు ఆ విషయమే గుర్తు చేస్తూ ఇలా అన్నాడు:

**(ఓ ప్రవక్తా, ముహమ్మద్! ఆ సందర్భాన్ని జ్ఞాపకం చేసుకో) మేము ప్రవక్తలందరి నుండి వాగ్దానం తీసుకున్నాము- నీ నుండి, నూహ్ నుండి, ఇబ్రాహీం నుండి, మూసా నుండి, మర్యమ్ కుమారుడైన ఈసా నుండి. మేము వారందరి నుండి గట్టి వాగ్దానం తీసుకున్నాము. *(ఖుర్ఆన్ 33 :7)***

దైవప్రవక్త ఆదం(అలైహి)దగ్గరి నుంచి చిట్టచివరి ప్రవక్త ముహమ్మద్ (స) వరకు ప్రవక్తలందరూ అల్లాహ్‌కు తాము చేసిన ఈ వాగ్దానాన్ని నెరవేర్చారు. ప్రతి ప్రవక్త తనకు పూర్వం వచ్చిన ప్రవక్తలను విశ్వసించారు. వారు ప్రబోధించిన ధర్మాన్ని సత్యమని ధృవీకరించారు. అంతేకాదు, తమ తర్వాత రాబోయే ప్రవక్త గురించి భవిష్యత్ సూచనలు కూడా చేశారు.

https://teluguislam.net

## ప్రవక్తలందరి ధర్మం ఒక్కటే

ప్రపంచం మొదలైన దగ్గర్నుంచి చిట్టచివరి దైవప్రవక్త ముహమ్మద్ (స)వరకు ప్రవక్తలందరి మూలధర్మం ఒకటిగానే ఉండింది. దైవ ప్రవక్తలంతా ఒకే ఒక్క అల్లాహ్ ఆరాధన (తౌహీద్) వైపుకే పిలుపు ఇచ్చారు. అల్లాహ్ తన ప్రవక్తలకు ఏం ఆదేశం జారీ చేశాడో చూడండి:

**ఓ ప్రవక్తలారా! నిశ్చయంగా మీ ఈ (ఇస్లాం) ధర్మం ఒకే ధర్మం. నేనే మీ అందరి ప్రభువును. కాబట్టి మీరు నాకు భయపడండి.** ***(ఖుర్ఆన్ 23 : 52)***

సర్వ సృష్టికర్త అల్లాహ్ తన ప్రవక్తల ద్వారా సకల మానవాళి కోసం నిర్ణయించిన ధర్మం ఒక్కటే. కాని ప్రజలు ఆ ఏకదైవారాధనా ధర్మాన్ని విడనాడి వేర్వేరు వర్గాలుగా, సమూహాలుగా విడిపోయారు. ప్రతి వర్గం తాను అవలంబించే మతధర్మం మాత్రమే సరైనదని తలంచి సంతృప్తి చెందటం మొదలయింది. ఆ విధంగా ప్రజల్లో చాలామంది తమ ప్రవక్తలు బోధించిన ఏకదైవారాధనా (తౌహీద్) మార్గానికి క్రమేపీ దూరమవుతూ పోయారు.

## ప్రవక్తలందరూ స్థాపించిన ధర్మం ఒక్కటే

ఈ లోకంలో స్థాపించమని అల్లాహ్ తన ప్రవక్తలకు ఆదేశించినది,



దానిప్రకారం ప్రవక్తలు ఈ లోకంలో స్థాపించినది ఒకే ఒక్క ధర్మం. అదే సహజధర్మం. ఇస్లాం ధర్మం. నూహ్ ప్రవక్తకు ఆజ్ఞాపించినా, ఇబ్రాహీమ్ ప్రవక్తకు ఆదేశమయినా, మోషే యేసులపై అవతరించినా అందరిదీ అదే ప్రకృతి ధర్మం. మూల ధర్మం విషయంలో మాత్రం ప్రవక్తలందరిదీ ఒకే మాట, ఒకే బాట. అదే తౌహీద్ (ఏకదైవారాధన). దివ్య ఖుర్ఆన్‌లో ఏమనబడిందో చూడండి.

**ఏ (ఇస్లాం) ధర్మాన్ని స్థాపించమని అల్లాహ్ నూహ్‌కు ఆజ్ఞాపించాడో ఆ (ఇస్లాం) ధర్మాన్నే మీ కొరకూ నిర్ధారించాడు.**

***(ఖుర్ఆన్ 42 : 13)***

తర్వాత అల్లాహ్ స్వయంగా అంటాడు,

**దానినే (ఓ ముహమ్మద్- సఅసం!) మేము నీ వైపుకు (వహీ ద్వారా) పంపాము. దాని గురించే ఇబ్రాహీముకు, మూసాకు, ఈసా (అలైహిముస్సలాం)కు కూడా తాకీదు చేశాము. ఈ ధర్మాన్నే నెలకొల్పాలనీ, అందులో చీలిక తీసుకురావద్దనీ (వారికి) ఉపదేశించాము. (ఓ ముహమ్మద్-సఅసం!) నువ్వు ఏ విషయం (ఏకదైవారాధన) వైపునకు వారిని పిలుస్తున్నావో అది బహుదైవారాధకులకు చాలా భారంగా తోస్తుంది. అల్లాహ్**

https://teluguislam.net

**తాను కోరిన వారిని (తన కార్యం కొరకు) ఎన్నుకుంటాడు. తన వైపు మరలే వానికి ఆయన సన్మార్గం చూపుతాడు.**

***(ఖుర్‌ఆన్ 42 : 13)***

అర్థమయ్యింది ఏమిటంటే, లోగడ ప్రవక్తలందరికీ ఏ ఇస్లాం ధర్మాన్నయితే నెలకొల్పమని అల్లాహ్ ఆజ్ఞాపించాడో ఆ ఇస్లాం ధర్మాన్నే నేటి మానవులందరి కోసం కూడా ఆయన సమ్మతించి ఆమోదించాడు. ఈ సందర్భంగా కొంతమంది గొప్ప ప్రవక్తల పేర్లను కూడా అల్లాహ్ పై ఆయతులో ప్రస్తావించాడు.

అలాగే పై ఆయతులోని 'ధర్మం' అనే మాటను సంకుచిత అర్థంలో తీసుకోవటానికి కూడా వీల్లేదు. 'ధర్మం' అనే పదంలో అల్లాహ్‌పై విశ్వాసం, ఏకదైవారాధన, అల్లాహ్‌ప్రవక్త అనుసరణ, అల్లాహ్ తమ కోసం నిర్ణయించిన ధర్మశాస్త్రాన్ని (షరీఅతును) ఒప్పుకోవటం మొదలగు అంశాలన్నీ ఇమిడి ఉన్నాయి. ప్రవక్తలందరూ తమ జాతుల వారిని ఆహ్వానించింది ఈ ఇస్లాం ధర్మం వైపే.

అయితే, **"మేము మీలోని ప్రతి ఒక్కరికీ ఒక్కో ధర్మశాస్త్రాన్ని (షరీయతును), ఒక్కో జీవన మార్గాన్ని నిర్ణయించాము"**న్న (ఖుర్‌ఆన్ 5-48) వాక్యం ప్రకారం ప్రవక్తల వివిధ ధర్మశాస్త్రాల (షరీయతుల)



మధ్య మూలంకాని విషయాల్లో కొన్ని స్వల్పమైన తేడాలు, విభేదాలు ఉన్నప్పటికీ ఇంతకుముందు పేర్కొనబడిన మూల విషయాల రీత్యా- సూత్ర ప్రాయంగా- ప్రవక్తలందరి ధర్మం మాత్రం ఒక్కటే. ఆ విషయాన్ని అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) వారు ఈ విధంగా చెప్పారు:

**"దైవప్రవక్తల సమూహానికి చెందిన మేము సవతి సోదరులం లాంటివారం. (మేము వేర్వేరు యుగాలకు చెందినవాళ్ళము. కాని) మా అందరి ధర్మం (జీవన విధానం) మాత్రం ఒక్కటే (అదే ఇస్లాం)." (సహీహ్ బుఖారీ గ్రంథం)**

ఒకే ఒక్క అల్లాహ్‌ను ఆరాధించటం, అల్లాహ్ తమ వద్దకు ఒక ప్రవక్తను పంపగా ఆ ప్రవక్త చూపించిన మార్గంలో నడవటం దృష్ట్యా ఈ జీవన విధానంలో ఎటువంటి తేడా లేదు. కాకపోతే ఆహారపు కట్టుబాట్లు, నమాజు వేళలు, పద్ధతులు, రకాతుల సంఖ్య, ఉపవాస విధివిధానాలు లాంటి కొన్ని సూక్ష్మమైన విషయాల్లోనే వ్యత్యాసాలుంటాయి. అయితే అల్లాహ్ ఏకత్వం, అల్లాహ్‌ప్రవక్త మార్గానుసరణ వంటి విషయాలు సూక్ష్మమైనవి కావు సుమా! ఇవి మౌలికాంశాలు. సిద్ధాంత విషయాలు. 'విశ్వాసం' వాటిమీదనే ఆధారపడి ఉంటుంది. కాబట్టి ఇలాంటి సిద్ధాంత విషయాల్లో

https://teluguislam.net

రాజీపడటానికి, ఇతరత్రా దారులు వెతకటానికి అవకాశం మిగిలి ఉండదు.

ఒక్కడైన అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించటం, అల్లాహ్ పంపిన ప్రవక్తకు విధేయత చూపటం మానవ సమాజ ఏకత్వానికి, సంఘటితత్వానికి అసలు ప్రాతిపదిక. ఈ 'ఏకత్వాన్ని' కాదని ఇతరత్రా భాగస్వామ్యాల్ని ఆశ్రయిస్తే అల్లాహ్ నిర్ణయించిన ధర్మంలోనే చీలిక తెచ్చినట్లు అవుతుంది. ఎదర బ్రతుకంతా చిందరవందర అవుతుంది. సామాజిక వ్యవస్థ దెబ్బతింటుంది. అందుకే ధర్మంలో చీలిక తీసుకురావద్దని తాకీదు చేయబడింది.

## ప్రవక్తలందరినీ విధిగా విశ్వసించాలి

ప్రవక్తలందరి ధర్మం ఒక్కటే అయినప్పుడు వారిలో కొందరిని విశ్వసించి మరికొందరిని విశ్వసించ నిరాకరించటం ధర్మం కాజాలదు. ప్రవక్తల పరంపర ఒక గొలుసులాంటిది. ఆ పరంపరలోని ఏ ఒక్క ప్రవక్తను తిరస్కరించినా ఇస్లాం ధర్మం సంపూర్ణం కాజాలదు. అందుకే అల్లాహ్‌ను, అల్లాహ్‌ప్రవక్త ముహమ్మద్ (స)ను నమ్మి నడచుకునే ముస్లింల విశ్వాసం ఈ క్రింది విధంగా ఉండాలని అల్లాహ్ స్వయంగా ముహమ్మద్ (స) చేత దివ్య ఖుర్‌ఆన్‌లో ఇలా ప్రకటన చేయించాడు:



**(ఓ ప్రవక్తా, ముహమ్మద్!) ప్రజలతో ఇలా అను: "మేము అల్లాహ్‌ను, మాపై అవతరింపజెయ్యబడిన దానినీ విశ్వసించాము. ఇంకా ఇబ్రాహీము, ఇస్మాయీలు, ఇస్‌హాఖు, యాఖూబుపై, ఆయన సంతానంపై అవతరింపజెయ్యబడిన దానినీ, మూసా, ఈసా ఇంకా ఇతర ప్రవక్తలకు వారి ప్రభువు తరఫున ప్రసాదించబడిన వాటిని మేము విశ్వసించాము. మేము వారి మధ్య ఎలాంటి భేదభావాన్ని కనబరచము. మేము ఆయనకే విధేయులము."** ***(ఖుర్‌ఆన్ 3 : 84)***

అంటే, ఆయా కాలాల్లో వచ్చిన ప్రవక్తలందరూ సత్యవంతులనీ, వారు అందజేసిన సందేశం అల్లాహ్ సందేశమని, వారిపై అవతరించిన గ్రంథాలు, సహీఫాలు అల్లాహ్ తరఫు నుంచి అవతరించినవేనని మనస్ఫూర్తిగా నమ్మటం అన్నమాట. కాకపోతే ఆ గ్రంథాలు తమ అసలు రూపాన్ని కోల్పోయాయి. వాటి మూలాలు మార్పులు చేర్పులకు లోనయ్యాయి. అందుకని ఇప్పుడు వాటి స్థానంలో అంతిమంగా దివ్యఖుర్‌ఆన్‌ను అవతరింపజేయటం జరిగింది. దివ్యఖుర్‌ఆన్ రాకతో వెనుకటి గ్రంథాలలోని ఆదేశాలన్నీ రద్దయి పోతాయి. ఇప్పుడు కేవలం దివ్యఖుర్‌ఆన్ మాత్రమే ఆచరించదగినది.

https://teluguislam.net

ఇస్లాంలోని ఈ భావన ప్రకారం ముస్లింలు ముహమ్మద్ (స)తో పాటు దైవప్రవక్త యేసు (అలైహి) సమేతంగా ఆయనకు పూర్వం అవతరించిన ప్రవక్తలందరినీ విశ్వసించాలి. మరి ఆ ప్రవక్తలను విశ్వసించటానికి వారికి సంబంధించిన చారిత్రక సత్యాలను మనం ఎక్కడ వెతుక్కోవాలి? పూర్వపు గ్రంథాలు వర్ణించలేనంతగా మార్పులకు చేర్పులకు లోనయ్యాయి. కూసింత పంచదారను విశాలమైన ఎడారి ఇసుక రేణువుల్లో కలిపేసినట్లు గత ప్రవక్తల జీవిత సత్యాలను లెక్కలేనన్ని అసత్యాలతో, అర్థ సత్యాలతో కలగాపులగం చేయటం జరిగింది. అలాంటప్పుడు పూర్వపు గ్రంథాల ద్వారా గత ప్రవక్తల జీవిత సత్యాలను తెలుసుకోవాలని ఆశిస్తే అది అత్యాశే అవుతుంది. అందుకని చరిత్ర మలుపుల్లో మరుగున పడిన సత్యాలను వెలికితీయటానికి దివ్యఖుర్‌ఆన్ గ్రంథంపై ఆధారపడటం అనివార్యమవుతోంది. ఇస్రాయీల్ సంతతిలో పుట్టిన చిట్టచివరి దైవప్రవక్త యేసు జీవిత సత్యాలను కూడా మేము ఆ విధంగానే దివ్య ఖుర్‌ఆన్ గ్రంథ వాక్యాల వెలుగులో తేటతెల్లం చేయటానికి ప్రయత్నిస్తున్నాం.



# 3

# యేసు వంశావళి

ఈ విభాగంలోని దివ్యఖుర్‌ఆన్ వాక్యాలు యేసు ప్రవక్త వంశావళిని గురించి తెలుపుతాయి. దైవప్రవక్త అబ్రహాము (ఇబ్రాహీము) – ఆయనపై అల్లాహ్‌శాంతి కలుగుగాక! – దగ్గరి నుంచి యేసు (అలైహి) వరకు వంశావళి ఏ విధంగా నడిచిందో ఈ వాక్యాల ద్వారా మనం స్థూలంగా అర్థం చేసుకోవచ్చు.

https://teluguislam.net

## ఇబ్రాహీము, ఇస్హాఖు వంశంలో చిట్టచివరి ప్రవక్త యేసు

దైవప్రవక్త ఇబ్రాహీం (అలైహి) ప్రవక్తల పితామహునిగా చరిత్రలో ప్రఖ్యాతిగాంచారు. కారణం; ఆయన వంశంలో ఎంతోమంది ప్రవక్తలు పుట్టారు. ఆయనకు ఇద్దరు కుమారులు. ఒకరు ఇస్మాయిల్. ఇంకొకరు ఇస్హాఖ్. ఇస్మాయిల్ వంశధారలో చివరకు అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (స) జన్మించగా, ఇస్హాఖ్ వంశావళిలో చిట్టచివరగా మర్యమ్ కుమారులు యేసు ప్రవక్త అయ్యారు. మొత్తానికి దైవప్రవక్త ఇబ్రాహీం వంశం ఎంతోమంది ప్రవక్తలతో, పుణ్యాత్ములతోనూ, మరెంతో మంది న్యాయశీలురైన రాజులు, చక్రవర్తులతోనూ వర్ధిల్లింది.

ఇబ్రాహీమ్ ప్రవక్త స్వచ్ఛమైన, నికార్సయిన ఏకదైవారాధకులు. సర్వ సృష్టికర్త అల్లాహ్‌ను తప్ప మరెవరినీ ఆరాధించరాదని ప్రబోధించిన గొప్ప దైవసందేశహరులు. ఈ మార్గంలో ఆయనకు ఎన్నో కష్టాలు ఎదురయ్యాయి. అయినప్పటికీ కూడా ఆయన కేవలం ఒకేఒక్క అల్లాహ్ ప్రసన్నత కోసం ఏకదైవారాధనా (తౌహీద్) ధర్మంపైనే స్థిరంగా నిలబడ్డారు. ఆయన నిజాయితీకి, ధర్మపరాయ



ణతకు మెచ్చుకొని అల్లాహ్ ఆయన్ను కరుణించటమే కాకుండా ఆయన కుటుంబంపై కూడా వరాల వర్షాన్ని కురిపించాడు.

**(అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:) మేము ఇబ్రాహీం ప్రవక్తకు (కుమారుడు) ఇస్హాఖును, (మనవడు) యాఖూబ్‌ను ప్రసాదించాము. వారిలో ప్రతి ఒక్కరికీ మేము సన్మార్గం చూపించాము. ఇబ్రాహీంకు ముందు మేము నూహ్ ప్రవక్తకు సన్మార్గం చూపించి ఉన్నాము.**

**ఇంకా ఇబ్రాహీం సంతతి వారిలో నుంచి దావూదు సులైమానులకు, అయ్యూబు యూసుఫులకు, మూసా హారూనులకు మేము సన్మార్గం చూపాము. ఇంకా జకరియ్యా, యహ్యా, ఈసా (యేసు), ఇల్యాస్‌లకు కూడా (మేము సన్మార్గం చూపించాము.) వారంతా సజ్జనుల కోవకు చెందినవారే. ఇంకా–ఇస్మాయీలుకు, యసఅకు, యూనుసు, లూతులకు కూడా (మేము మార్గం చూపించాము). వారిలో ప్రతి ఒక్కరికీ మేము లోకవాసులందరిపై శ్రేష్ఠతను అనుగ్రహించాము.**

***(ఖుర్ఆన్ 6 : 84 - 86)***

https://teluguislam.net

## మోషే తర్వాత యేసు ప్రవక్త పుట్టుక

ఇబ్రాహీం తర్వాత ప్రవక్తల పరంపరను ప్రస్తావిస్తూ దివ్య ఖుర్ఆన్ లోనే మరోచోట అల్లాహ్ ఇలా అంటున్నాడు:

**ఆ క్రమంలోనే మేము మూసాకు గ్రంథం ప్రసాదించాము. అతని తరువాత కూడా ప్రవక్తలను పంపించాము. ఇంకా (అదే క్రమంలో) మేము మర్యమ్ కుమారుడైన ఈసాకు స్పష్టమైన నిదర్శనాలు (ఉదా: ఆయన చనిపోయినవారిని బ్రతికించటం, కుష్ఠురోగులను నయం చేయటం, గుడ్డివారికి చూపు వచ్చేలా చేయటం మొదలైనవి) ఇచ్చాము. రూహుల్ ఖుదుస్ (పరిశుద్ధాత్మ అంటే జిబ్రయీల్ లేక గాబ్రియేలు) ద్వారా అతనికి సహాయం అందజేశాము.** ***(ఖుర్ఆన్ 2 : 87)***

దైవప్రవక్త ఇస్హాఖ్, ఇబ్రాహీమ్ ప్రవక్త (అలైహి) గారి కుమారులని ఇంతకుముందు తెలుసుకున్నాం. కాగా; ఇస్హాఖ్ గారి కుమారులు యాఖూబ్. అంటే యాఖూబు దైవప్రవక్త ఇబ్రాహీముకు మనుమడు అన్నమాట. పెద్దయిన తర్వాత ఈయన కూడా గొప్ప దైవప్రవక్త అయ్యారు.



యాఖూబు (అలైహి)కు 'ఇస్రాయీల్' అని మరో పేరు ఉంది. కాబట్టి ప్రవక్త యాఖూబ్ సంతానాన్ని 'ఇస్రాయీల్ సంతతి' అన్నారు. వీరినే మనం 'బనీ ఇస్రాయీల్' అని, 'ఇస్రాయీల్ జాతి' అని, 'ఇస్రాయీల్ వంశం' అని వివిధ పేర్లతో పిలుస్తూ వుంటాం. మొత్తానికి ఇస్రాయీల్ వంశం అంటే వేరే ఏదో కాదు, అది దైవప్రవక్త ఇబ్రాహీమ్ (అలైహి) సంతానమే. ఎంతోమంది ప్రవక్తలు పుట్టటంచేత ఈ వంశం ప్రపంచ చరిత్రలో ఎంతో ప్రఖ్యాతి గాంచింది. యూదులు అనుసరించే ప్రముఖ దైవప్రవక్త మోషే (లేక మూసా) (అలైహి) ఈ వంశంవారే. ఆయన తరువాత కూడా ఈ వంశంలో దైవప్రవక్తలు పుడుతూనే ఉన్నారు. చివరికి ఇస్రాయీల్ వంశంలో ఈ దైవదౌత్య పరంపర ఈసా (యేసు) ప్రవక్తతో ముగిసింది.

https://teluguislam.net

# 4

# ఈసా (యేసు) ప్రవక్త పుట్టుపూర్వోత్తరాలు

ఈసా ప్రవక్త జననానికి
ఒక తరం ముందు జరిగిన
అతి ముఖ్య సంఘటనలు



## ఈసా ప్రవక్త అమ్మమ్మ మొక్కుబడి

ఇమ్రాన్ అనే ఆయన ఇస్రాయీల్ వంశపు నాయకుల్లో ఒకరు. ఆయన భార్యకు చాలా సంవత్సరాల వరకు సంతానం కలగలేదు. ఆమె తనకు సంతానం ప్రసాదించమని అల్లాహ్‌కు మొరపెట్టు కుంది. తనకు సంతానాన్ని ప్రసాదిస్తే ఆ సంతానాన్ని జెరుసలేంలోని అల్లాహ్‌గృహ సేవలో ఉంచుతానని ఆమె మొక్కుకున్నది. ఆమె ఎవరో కాదు, స్వయానా యేసు ప్రవక్తగారి అమ్మమ్మ. ఈ వృత్తాంతం దివ్య ఖుర్‌ఆన్‌లో ఇలా వివరించబడింది:

ఇమ్రాను భార్య (అంటే యేసు ప్రవక్త అమ్మమ్మ అల్లాహ్‌ను) ఇలా వేడుకున్నది: "ఓ నా ప్రభూ! నా గర్భంలో ఉన్న దానిని (అంటే నా సంతానాన్ని) నీ (ఆరాధనాలయ) సేవ కోసం అంకితం చేయాలని మొక్కుకున్నాను. నీవు నా తరఫున దీనిని స్వీకరించు. నిస్సందేహంగా నీవు సర్వం వినేవాడవు, సర్వం తెలిసినవాడవు." *(ఖుర్‌ఆన్ 3:35)*

## మొక్కుబడి తీర్చుకున్న విధానం

తరువాత ఆమె ప్రసవించింది. అప్పుడు ఆమె, "ప్రభూ! నాకు ఆడపిల్ల కలిగినదే!" అని విన్నవించుకుంది.

https://teluguislam.net

**"నేను ఈ పాపకు 'మర్యమ్' (అల్లాహ్ భక్తురాలు) అని పేరు పెట్టాను. నేను ఈమెనూ, ఈమెకు పుట్టబోయే సంతానాన్ని శాపగ్రస్తుడైన షైతాన్ బారి నుంచి రక్షణ పొందటానికి నీకు అప్పగిస్తున్నాను" అని అన్నది. *(ఖుర్ఆన్ 3 : 36)***

యేసు ప్రవక్త అమ్మమ్మ తొలుత అన్న మాటలో కొంచెం నిరాశ ఉంది, తనను మన్నించి తను సమర్పించుకుంటున్న దానిని స్వీకరించమనే విన్నపమూ ఉంది. 'నేను అనుకున్న దానికి భిన్నంగా ఆడపిల్ల పుట్టిందే!' అన్న బాధతో పాటు, 'నీ ప్రసన్నత కోసం ఒక సేవకుణ్ణి సమర్పించుకోవాలనుకున్నాను, ఈసేవ మగవాడైతేనే బాగా చేస్తాడు, ఇప్పుడు నేను నీకు ఏం సమర్పించగలనో నీకు తెలుసు, దయచేసి దాన్నే స్వీకరించు' అన్న విన్నపమూ ఆమె మాటలో తొణికిసలాడుతున్నది.

## మర్యమ్‌కు పర్యవేక్షకులుగా జకరియ్యా నియామకం

ఏమైనప్పటికీ అల్లాహ్ ఆమె మొరను ఆలకించాడు. ఆమె సమర్పించిన మొక్కుబడిని సంతోషంగా స్వీకరించాడు.

**ఆమె ప్రభువు (యేసు అమ్మమ్మ ప్రభువు, అనగా అల్లాహ్) ఆ పసిపాపను ఉత్తమ రీతిలో స్వీకరించి, అత్యుత్తమ రీతిలో ఆమెను పోషించాడు. ఆమె బాగోగులు చూసే బాధ్యతను జకరియ్యా (ప్రవక్త)కు అప్పగించాడు. *(ఖుర్ఆన్ 3 : 37)***



జకరియ్యా (అలైహిస్సలాం) మర్యమ్‌కు పినతండ్రి అవుతారు. అదీగాక ఆయన ఆనాటి దైవప్రవక్త కూడా. అందువల్ల ఆమె కోసం ఆయన కన్నా మంచి సంరక్షకులు ఇంకెవరు కాగలుగుతారు? మర్యమ్ భౌతిక అవసరాలను తీర్చటంలోనూ, ఆమెకు విద్యా బుద్ధులు నేర్పటంలోనూ, ఆమెను సంస్కారవతిగా తీర్చిదిద్దటం లోనూ జకరియ్యా మాత్రమే తగిన వ్యక్తి అని భావించటం జరిగింది.

## జరగబోయే మహా అద్భుతానికి ముందస్తు సంకేతాలు

**జకరియ్యా మర్యమ్ కుటీరానికి వెళ్ళినప్పుడల్లా, ఆమె వద్ద ఆహార పదార్థాలు కనిపించేవి. "మర్యమ్! ఇవి నీ వద్దకు ఎక్కడి నుంచి వచ్చాయి?" అని ఆయన అడిగితే, "అల్లాహ్ వద్ద నుంచి" అని ఆమె చెప్పేది. నిశ్చయంగా అల్లాహ్ తాను కోరిన వారికి లెక్కలేనంతగా ఉపాధిని ప్రసాదిస్తాడు. *(ఖుర్ఆన్ 3 : 37)***

మర్యమ్ వద్ద ఆ సీజన్‌లో లేని పండ్లు ఉండేవి. ఎండా కాలంలో రావలసిన ఫలాలు శీతాకాలంలోనూ, శీతాకాలంలో రావలసిన

https://teluguislam.net

పండ్లు ఎండాకాలంలోనూ కనిపించటం విచిత్రం, విశేషం కదూ! జకరియ్యాగానీ లేక ఆయన ద్వారా నియమించబడిన మరో సేవకుడుగానీ వాటిని తెచ్చేవారు కాదు. అందుకే ఇవి ఎక్కడి నుంచి వచ్చాయి? అంటూ జకరియ్యా ఆశ్చర్యంతో ప్రశ్నించేవారు. 'అల్లాహ్ వద్ద నుంచి' అని మర్యమ్ జవాబిచ్చేవారు. ఇది మర్యమ్‌గారి విషయంలో జరిగిన మహిమ అనాలి.

## ముసలి జకరియా మనసులో సంతాన ఆశలు

జకరియా చాలా ముసలివారు. ఆయనకు సంతానం అస్సలు లేదు. పిల్లలు పుడతారనే ఆశ కూడా ఆయనలో అప్పటికి నశించి పోయింది. కాని మర్‌యమ్ విషయంలో జరిగిన మహిమ ఆయనలో సరికొత్త ఆలోచనలను చిగురింపజేసింది. ఈ సంఘటనను దివ్యఖుర్ఆన్ ఇలా చిత్రీకరించింది.

**అప్పుడే (అనగా మర్యమ్ దగ్గర పండ్లు ఫలాలు చూసినప్పుడే) జకరియ్యా (అలైహిస్సలాం) తన ప్రభువును ఇలా వేడుకున్నాడు: "ఓ నా ప్రభూ! నీ వద్ద నుండి నాకు మంచి సంతానాన్ని ప్రసాదించు. నిస్సందేహంగా నీవు మొరను ఆలకించేవాడవు".**

***(ఖుర్ఆన్ 3 : 38)***



సీజన్‌లో రావలసిన పండ్లు అన్‌సీజన్‌లో కనబడే సరికి జకరియ్యాలో కూడా ఆశలు చిగురించాయి. ఒకవైపు తాను ముసలి వాడై ఉండి, మరోవైపు తనభార్య గొడ్రాలు అయినప్పటికీ ఆయనలో అల్లాహ్ కారుణ్యం పట్ల ఆశ అంతరించలేదు. మర్యమ్‌కు అద్భుతమైన రీతిలో పండ్లు ఫలాలను ప్రసాదించినట్లుగానే అల్లాహ్ తనకూ ఒక మంచి బిడ్డనిస్తే ఎంత బావుండు! అన్న కోరిక పుట్టింది. అందుకే అల్లాహ్ సన్నిధిలో ఆయన చేతులు అప్రయత్నంగా పైకి లేచాయి. ఆయన పెదాల నుంచి వేడుకోలు వచనాలు వెలువడ్డాయి. అల్లాహ్ వాటిని దయతో ఆమోదించాడు. అదెలా జరిగిందంటే.....

**కుటీరంలో నిలబడి నమాజు చేస్తుండగా దైవదూతలు తనను (జకరియాను) పిలిచి, "అల్లాహ్ నీకు యహ్యా గురించిన శుభవార్త ఇస్తున్నాడు. (పెద్దయిన తర్వాత) అతను దైవ వాక్కు (అంటే ప్రవక్త యేసు)ను ధృవపరుస్తాడు. నాయకుడౌతాడు. ఇంద్రియ నిగ్రహం కలవాడు, దైవప్రవక్త, సజ్జనుల కోవకు చెందినవాడై ఉంటాడు" అని చెప్పారు. *(ఖుర్ఆన్ 3 : 39)***

## జకరియా ప్రవక్త ఆశ్చర్యం!

అల్లాహ్ తలచుకుంటే ఈ విశ్వంలో జరగని పనంటూ ఏమీ

https://teluguislam.net

ఉండదు. ఆ విషయం జకరియాకు కూడా తెలుసు. అయితే తన విషయంలో అంత గొప్ప మహిమ జరగటం ఆయన్ని ఆనందంలో ముంచెత్తింది. ఆ ఆనందమే ఆశ్చర్యంగా బయల్పడింది.

**ఆయన ఇలా విన్నవించుకున్నాడు: "ప్రభూ! నేనేమో పండు ముసలివాణ్ణి. నా భార్య ఏమో గొడ్రాలు. అలాంటప్పుడు నాకు కొడుకు ఎలా పుడతాడు?"**

**దానికి దైవదూత(అల్లాహ్ తరఫున) ఇలా సమాధానం ఇచ్చాడు: "అలాగే జరుగుతుంది. అల్లాహ్ తాను కోరినది చేస్తాడు."**

***(ఖుర్ఆన్ 3 : 40)***

## నిదర్శనం

తనకు ముసలితనంలో అద్భుతమైన రీతిలో సంతాన శుభవార్త వినిపించబడేసరికి జకరియాలో ఉత్సుకత పెరిగింది. ఆ మేరకు ఏదన్నా గుర్తు చెప్పమని అల్లాహ్‌ను కోరారాయన.

**"నా ప్రభూ! దీనికి సంబంధించిన నిదర్శనం ఏదన్నా నా కొరకు నిర్ణయించు" అని జకరియా మనవి చేసుకున్నారు.**

**"నీ కొరకు నిదర్శనం ఏమిటంటే, మూడు రోజుల వరకూ నువ్వు సైగలు చేయటం తప్ప జనులతో మాట్లాడ లేవు. నువ్వు**



**నీ ప్రభువును అత్యధికంగా స్మరిస్తూ ఉండు. ఉదయం, సాయంత్రం ఆయన పవిత్రతను (అంటే, మానవులు కలిగి ఉండే జననం, మరణం, సంతానం, ఆకలి, నిద్ర మొదలగు లోపాలు ఆయనకు లేవని ఆయన ఔన్నత్యాన్ని) కొనియాడుతూ ఉండు" అని అల్లాహ్ చెప్పాడు.** ***(ఖుర్ఆన్ 3 : 41)***

మూడు రోజుల పాటు నీ నోట మాటరాదు. అదే గుర్తు. అయితే ఈలోగా నీవు లోలోపలే అల్లాహ్ నామాన్ని వీలైనంత ఎక్కువగా స్మరించాలి. ఉదయం సాయంత్రం అల్లాహ్ పవిత్రతను కొని యాడుతూ ఉండాలి. ఈ విధంగా నీవు నీకు ప్రసాదించబడే అనుగ్రహానికి కృతజ్ఞతలు తెలుపుకున్నట్లవుతుంది అని ఆయనకు సూచించబడింది. ఈ విషయమే ఖుర్ఆన్‌లో మరోచోట ఇలా చెప్పబడింది:

**"నా ప్రభూ! (మరయితే) నా కొరకు ఏదన్నా సూచనను నిర్ణయించు" అని జకరియా విన్నవించుకున్నాడు. "నువ్వు కులాసాగా ఉన్నప్పటికీ మూడు రాత్రుల వరకూ ప్రజలతో మాట్లాడలేవు. ఇదే నీ కొరకు గుర్తు" అని సెలవీయబడింది.**

***(ఖుర్ఆన్ 19 : 10)***

అనారోగ్యానికి గానీ, వ్యాకులతకు గానీ లోనవకుండా క్షేమంగా ఉంటావు. క్షేమంగా ఉండి కూడా నువ్వు ఆ సమయంలో

https://teluguislam.net

మాట్లాడలేవు. మాట్లాడలేకపోయావంటే 'శుభవార్త' వినే రోజు దగ్గరపడిందని అనుకోవాలి అని అల్లాహ్ జకరియాకు సూచన చేశాడు.

## యేసు ప్రవక్త పుట్టుకకు ముందు జరిగిన అద్భుతమిది

జకరియా ప్రవక్త మనసులో భావన ఇలా ఉండింది: ఓ అల్లాహ్! నా బాహ్య పరిస్థితినిబట్టి చూస్తే నాకు సంతానం కలిగే అవకాశం లేనే లేదు. అయినప్పటికీ నేను నీ కారుణ్యం పట్ల నిరాశ చెందటం లేదు. నువ్వు తలిస్తే ప్రతిదీ సాధ్యమే. ఇంతవరకు నేను నిన్ను ఏది అడిగినా నువ్వు నన్ను నిరాశపరచలేదు. కనుక ఓ ప్రభూ! ఈ కోరిక కూడా నువ్వు తప్పకుండా తీరుస్తావన్న ఆశ నాకుంది.

అత్యద్భుతమైన ఈ సంఘటనను దివ్య ఖుర్ఆన్ మరోచోట ఇలా అభివర్ణించింది:

**(ఓ ప్రవక్తా, ముహమ్మద్!) నీ ప్రభువు తన దాసుడైన జకరియ్యాపై దయదలచినప్పటి ప్రస్తావన ఇది.**

**అతను (జకరియా) తన ప్రభువును గోప్యంగా మొర పెట్టుకున్నప్పుడు (జరిగిన సంఘటన).**

**అతనిలా విన్నవించుకున్నాడు:"నా ప్రభూ! నా ఎముకలు బల**



**హీనమై పోయాయి.ముసలితనంవల్ల నా తల నెరసిపోయింది. (గతంలో) నిన్ను ప్రార్థించి నేనెన్నడూ విఫలుణ్ణి కాలేదు.**

**"(ఇప్పుడు) నా తదనంతరం నా ఆప్తుల గురించి (వారెక్కడ మార్గభ్రష్టతకు లోనవుతారోనని) నాకు భయం పట్టుకుంది. మరేమో నా భార్య గొడ్రాలు. కాబట్టి (ఓ అల్లాహ్!) నాకు వారసుడుగా ఉండటంతో పాటు, యాఖూబు సంతతికి కూడా వారసుడు అయ్యే ఒక వారసుణ్ణి నువ్వు నీవద్ద నుంచి ప్రత్యేకంగా నాకు అనుగ్రహించు. ప్రభూ! నువ్వతన్ని ప్రియతమునిగా చేయి."** **(ఖుర్ఆన్ *19 : 2-6*)**

ఎందుకంటే ప్రజలకు బోధపరచే నేర్పు, మార్గదర్శకత్వం వహించే సామర్థ్యం ప్రస్తుతం నా బంధువులలో ఎవరిలోనూ లేవు. బోధకుడు లేని కారణంగా నా ఆప్తులు సయితం దారితప్పే ప్రమాదం ఉంది అన్నది జకరియా మాటల ఉద్దేశం.

'నువ్వు నీ వద్ద నుంచి ప్రత్యేకంగా అనుగ్రహించు' అంటే, "నేనా ముసలివాణ్ణి. నా భార్యేమో గొడ్రాలు. మాకు సంతానం కలిగే అవకాశాలు దాదాపు అడుగంటి పోయాయి. అయినప్పటికీ నీ కారుణ్యం ఎంతో విస్తృతమైనది. నువ్వు ఎవరినయినా కటాక్షించ దలిస్తే ఎలాగయినా సరే కటాక్షించగలవు. నీ దగ్గర దేనికీ లోటు లేదు" అని భావం.

https://teluguislam.net

## మొర ఆలకించబడింది

అల్లాహ్ జకరియా ప్రార్థనకు ఆమోదముద్ర వేశాడు. అంతేకాదు, ఆయనకు కలగబోయే కుమారునికి అప్పటికప్పుడు నామకరణం కూడా చేశాడు.

**"ఓ జకరియ్యా! మేము నీకు ఒక కుమారుని శుభవార్తను వినిపిస్తున్నాము-అతని పేరు యహ్యా. మేము ఇంతకు ముందు ఈ పేరుగల వానిని చేయలేదు".** ***(ఖుర్ఆన్ 19 : 7)***

## ఆనందం, ఆశ్చర్యం

తనకు కొడుకు పుట్టబోతున్నాడన్న శుభవార్తను వినగానే జకరియ్యాకు ఆనందంతోపాటు ఆశ్చర్యం కూడా కలిగింది.

**"నా ప్రభూ! నాకు పిల్లవాడు ఎలా పుడతాడు? నా భార్య యేమో గొడ్రాలు. నేనేమో వృద్ధాప్యపు ఆఖరి దశకు చేరుకున్నవాణ్ణి" అని జకరియ్యా చెప్పుకున్నాడు.** ***(ఖుర్ఆన్ 19 : 8)***

## అల్లాహ్ తరఫున భరోసా

**"అలాగే అవుతుంది (నీకు సంతానం కలుగుతుంది)" అని జకరియాకు సెలవీయబడింది.**



అల్లాహ్ ఇచ్చిన భరోసాను ఒక దైవదూత జకరియాకు వినిపించాడు:

**"అది నాకు చాలా తేలిక. ఇంతకు ముందు నీకంటూ ఒక అస్థిత్వమే లేనపుడు నేను నిన్ను పుట్టించలేదా?!" అని నీ ప్రభువు అన్నాడు.** ***(ఖుర్ఆన్ 19 : 8,9)***

జకరియా ఆశ్చర్యాన్ని దూరం చేయడానికి దైవదూత ఇలా అన్నాడు: అల్లాహ్ నీకు మగబిడ్డను ప్రసాదించాలని నిశ్చయించుకున్నాడు. కాబట్టి నీకు మగపిల్లవాడు పుట్టడం ఖాయం. ఈ పని ఆయనకు ఏమాత్రం కష్టతరం కాదు. ఒకప్పుడు అసలు నీ ఉనికే ఉండేది కాదు. అలాంటి నీకు ఆయన ఒక అస్థిత్వం ప్రసాదించినపుడు వృద్ధాప్యంలో నీకు కొడుకును ఇవ్వటంలో వింతేముందీ?!

## యహ్యా జననం

తరువాత జకరియా ప్రవక్తకు యహ్యా అనే కుమారుడు కలిగాడు. అల్లాహ్ కృపతో పెద్దయిన తర్వాత ఆయన కూడా గొప్ప ప్రవక్త అయ్యారు. అల్లాహ్ ఆయనకు బాల్యంలోనే ఎంతో విజ్ఞతను, వివేకాన్ని, శక్తియుక్తులను ప్రసాదించాడు.

https://teluguislam.net

# 5

# శుభవార్తలు

ఈసా (యేసు) ప్రవక్త ఇంకా పుట్టనే లేదు. కాని యేసు (అలైహి) భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండబోతుందనేది మర్యమ్ తల్లికి అల్లాహ్ ముందుగానే తెలియజేశాడు. యేసు ప్రవక్త తన తల్లి గర్భంలో పెరుగుతున్నప్పుడు ఆయన తల్లికి భయాందోళనలు ఉండరాదని ఆమెకు ఎన్నో శుభవార్తలు అందజేశాడు అల్లాహ్.



## మర్యమ్ తల్లికి వరాల వెల్లువ

(మర్యమ్‌ను ఉద్దేశ్యించి) దైవదూతలు ఇలా అన్నారు: "ఓ మర్యమ్! అల్లాహ్ (తన సేవ కొరకు) నిన్ను ఎన్నుకున్నాడు. నిన్ను పరిశుద్ధురాలిగా చేశాడు. ప్రపంచంలో (నీ కాలంలోని) మహిళలందరిపై నీకు ప్రాధాన్యతను ఇస్తూ నిన్ను ఎంపిక చేశాడు.

"(కనుక) ఓ మర్యమ్! నువ్వు నీ ప్రభువు (అల్లాహ్)కు విధేయత చూపు. ఆయనకు సజ్దా చెయ్యి (ఆయన సాన్నిధ్యంలో మోకరిల్లు). 'రుకూ' చేసే వారితో పాటు నువ్వూ రుకూ చెయ్యి (వినమ్రతతో ఆయన ముందు తలవంచు)."

*(ఖుర్ఆన్ 3 : 42, 43)*

ఇంకా ఇలా కూడా చెప్పారు: "ఓ మర్యమ్! అల్లాహ్ నీకు తన వాక్కు (యేసు ప్రవక్త)కు సంబంధించిన శుభవార్తను వినిపిస్తున్నాడు. అతని పేరు మసీహ్. అతను మర్యమ్ కుమారుడు (అంటే నీ కుమారుడే). అతడు ఇహపరాలలో గౌరవనీయుడవుతాడు. (అల్లాహ్) సామీప్యం పొందిన వారిలో అతను ఒకడు.

*(ఖుర్ఆన్ 3 : 45)*

https://teluguislam.net

యేసు (అలైహిస్సలాం) పుట్టుక ప్రత్యేక తరహాలో జరగబోతోంది. సాధారణ మానవ సూత్రానికి భిన్నంగా - తండ్రి లేకుండానే- దైవాజ్ఞతో ఆయన పుట్టించబడనున్నారు. 'అయిపో' అన్న అల్లాహ్ వాక్కుపై ఆయన సృష్టి జరగుతుంది. అందుచేత యేసు ప్రవక్త 'కలిమతుల్లాహ్' (అల్లాహ్ ఆజ్ఞ లేక అల్లాహ్‌వాక్కు)గా పిలువబడ్డారు.

యేసు ప్రవక్తకు 'మసీహ్' అనే మరో పేరు కూడా ఉంది. దాన్నే మన తెలుగునాట 'మెస్సయ్య' అని వ్యవహరిస్తున్నారు. అసలు 'మసీహ్' అనే పదానికి చేత్తో స్పర్శించేవాడని ఒక అర్థం. యేసు ప్రవక్త అల్లాహ్ ఆదేశంతో రోగగ్రస్తులను చేత్తో స్పర్శించి నయం చేసేవారవటం చేత ఆయనకు ఆ పేరు వచ్చింది.

## కలవరపాటు

"ఈసా (యేసు)ఉయ్యాలలో ఉన్నప్పుడూ, పెద్దవాడైనప్పుడూను ప్రజలతో మాట్లాడతాడు. ఇంకా అతడు సజ్జనులలోని వాడై ఉంటాడు" అని మర్యమ్‌తో అనబడినప్పుడు, దానికి ఆమె, "నా ప్రభూ! నాకు పిల్లవాడు ఎలా పుడ్తాడు? నన్ను ఏ మనిషీ తాకలేదే!" అని అన్నది. "అలాగే జరుగుతుంది. అల్లాహ్ తాను కోరినది పుట్టిస్తాడు. ఆయన ఏదైనా పనిని చేయ సంకల్పిం



చుకుని 'అయిపో' అని అంటే చాలు, అది 'అయిపోతుంది' అని (దైవదూత ద్వారా) ఆమెకు సమాధానం లభించింది.

**(ఖుర్‌ఆన్ 3 : 46,47)**

## మరిన్ని శుభవార్తలు

అల్లాహ్ యేసుకు అక్షరజ్ఞానాన్ని, వివేకాన్ని, (మోషే ప్రవక్తకు ఇవ్వబడిన) తౌరాతు జ్ఞానాన్ని, (స్వయంగా అతనికి ఇవ్వబడే) ఇన్జీలు గ్రంథజ్ఞానాన్నీ నేర్పుతాడు (అని కూడా దైవ దూతలు మర్యమ్‌కు తెలిపారు). **(ఖుర్‌ఆన్ 3 : 48)**

## యేసు కార్యాచరణ తీరు ఇలా ఉండబోతోంది

ఇంకా యేసు ఇస్రాయీలు వంశీయుల వైపుకు ప్రవక్తగా పంప బడతాడు. (వారినుద్దేశ్యించి ఆయన ఇలా అంటాడు:) "నేను మీ వద్దకు మీ ప్రభువు దగ్గరినుంచి (నేను మీ ప్రవక్తనని నిరూపించే) సూచనను తీసుకువచ్చాను. మీ కోసం పక్షి ఆకారం ఉన్న ఒక మట్టి బొమ్మను తయారు చేసి అందులో ఊదుతాను. అల్లాహ్ ఆజ్ఞతో అది పక్షి అవుతుంది. ఇంకా నేను అల్లాహ్ ఆజ్ఞతో పుట్టుగ్రుడ్డిని, కుష్ఠు రోగిని బాగు చేస్తాను. మృతులను బ్రతికిస్తాను. మీరు తినేవాటినీ, మీరు మీ ఇండ్లలో నిలువచేసి

https://teluguislam.net

ఉంచిన వాటిని గురించి (కూడా చూడకుండా) చెబుతాను. మీరే గనక విశ్వసించేవారైతే ఇందులో మీ కొరకు గొప్ప సూచన ఉంది. ఇంకా నేను నాకు పూర్వం అవతరించిన తౌరాతు (గ్రంథము)ను ధృవపరుస్తున్నాను. (మిమ్మల్ని శిక్షించటానికో లేక మీ మతగురువుల నిర్లక్ష్యం వల్లనో పూర్వం) మీ కొరకు నిషేధించబడిన కొన్ని వస్తువులను ధర్మసమ్మతం గావించటానికి కూడా నేను వచ్చాను. ఇంకా నేను మీ వద్దకు మీ ప్రభువు సూచనను తీసుకువచ్చాను. కనుక మీరు అల్లాహ్‌కు భయ పడండి. నాకు విధేయత చూపండి."

"నిశ్చయంగా అల్లాహ్ నాకూ ప్రభువే, మీకూ ప్రభువే. కనుక మీరంతా ఆయన్నే ఆరాధించండి. ఇదే రుజు మార్గం."

*(ఖుర్ఆన్ 3 : 49 - 51)*

లోకంలో ఏయే గొప్ప దైవిక లక్ష్యాలను సాధించటానికి యేసు (అలైహిస్సలాం) రానున్నారో ఆయన జన్మించక ముందే ఆయన తల్లికి శుభవార్తల రూపంలో ఈ విధంగా తెలియజేయటం జరిగింది.



# 6

# జననం

పరలోకంలో మానవులను మళ్ళీ బ్రతికించటం జరుగుతుందన్న విషయానికి ఒక నిదర్శనంగా యేసు ప్రవక్త (అలైహి)ను తండ్రి లేకుండా సృష్టించటం జరిగింది. ప్రవక్త యేసు పుట్టుకకు ముందు యూదుల ఒక గ్రూపు మరణానంతరం మళ్ళీ బ్రతికించటం జరగదని వాదించేది. ఈ గ్రూపును సెడ్యూసీస్ (సద్దూకయ్యులు) అనేవారు.

https://teluguislam.net

## జిబ్రయీల్ దూత రాక

ప్రపంచ చరిత్రలో అత్యంత మహత్పూర్వక సంఘటన ఇది. సృష్టి పరిణామ క్రమంలో మునుపెన్నడూ జరగని ఒక అద్భుత ప్రక్రియ చోటు చేసుకుంది.

అయితే గొప్ప సంఘటనలు సామాన్య జనం నోళ్ళకు చిక్కితే చిలవలు పలవలవుతాయి. గోరంతలు కొండంతలవుతాయి. ప్రజల్లో ప్రతి ఒక్కరూ ఆ సంఘటనలను తమ ఆలోచనలకు అనుగుణంగా మలచుకోవటానికి ప్రయత్నిస్తారు. వాస్తవాలకు తమ కల్పనలను కొన్నింటిని జోడిస్తారు. లేకపోతే మసిపూసి మారేడు కాయను చేస్తారు.

యేసు జననం విషయంలోనూ ప్రజా బాహుళ్యంలో పై రెండు రకాల అతివాదాలూ పొడసూపాయి. అయితే పరమ ప్రభువైన అల్లాహ్ ఈ సంఘటన విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాడు. అందుకే అంతిమ దైవప్రవక్త, సత్యసంధులు, ప్రజల చేత నిరుపమాన నిజాయితీపరునిగా ప్రశంసలు అందుకున్న ముహమ్మద్(స) చేత అల్లాహ్ మరోమారు ఈ సంఘటన వాస్తవాలను ప్రపంచం ముందు వెల్లడించాడు.

**(ఓ ముహమ్మద్ - స!) ఈ (ఖుర్ఆన్) గ్రంథంలో మర్యమ్**



**విషయాన్ని కూడా ప్రస్తావించు. అప్పుడామె తన వాళ్ళ నుంచి వేరై, (బైతుల్ మఖ్దిస్‌కు, అంటే జెరుసలేంలోని ఆరాధనాలయానికి) తూర్పు వైపుకు వచ్చింది. ఆ తరువాత వారికి చాటుగా తెర వేసుకుంది. అప్పుడు మేము ఆమె వద్దకు మా ఆత్మ (జిబ్రయీలు అలైహిస్సలాం)ను పంపాము. అతడు ఆమె ఎదుట సంపూర్ణ మానవాకారంలో వచ్చాడు.**

***(ఖుర్ఆన్ 19 : 16,17)***

## బెదిరిపోయిన మర్యమ్

ఒక అపరిచిత వ్యక్తి అడ్డూ ఆపూ లేకుండా తానున్న ఏకాంత వాసంలోకి జొరబడి వచ్చేసరికి ఆమె నిర్ఘాంతపోయింది. సహజంగానే భయపడింది. అతని ఉద్దేశ్యాన్ని శంకించింది.

**"నేను నీ బారి నుంచి కరుణామయుని (అల్లాహ్) శరణు వేడుతున్నాను, నువ్వు ఏ మాత్రం దైవభీతి గలవాడవైనా (ఇక్కణ్ణుంచి వెళ్ళిపో)" అని ఆమె చెప్పింది.**

**ఆ దైవదూత, "నేను నీ ప్రభువు తరఫున పంపబడిన దూతను. నీకు (అల్లాహ్ తరఫున) ఒక పవిత్రుడైన పిల్లవాణ్ణి ప్రసాదించటానికి వచ్చాను" అన్నాడు.** ***(ఖుర్ఆన్ 19 : 18,19)***

'నువ్వు అనుకుంటున్నట్లుగా నేను దురుద్దేశం కలవాణ్ణి కాను.

https://teluguislam.net

నేను నీ ప్రభువు తరపున పంపబడిన దూతను. ఆయన నీకు కుమారుణ్ణి ప్రసాదించనున్నాడని శుభవార్తను వినిపించటానికి మాత్రమే నేను వచ్చాను' అని విన్నవించుకున్నాడు.

## తెల్లబోయిన మర్యమ్

**"నాకు పిల్లవాడు కలగటమేమిటీ? నన్ను ఏ మగాడూ కనీసం తాకనైనా లేదే! నేను దుర్నడత గల దాన్ని కూడా కానే!!" అని మర్యమ్ (సంభ్రమాశ్చర్యాలకు లోనయింది).**

**(ఖుర్ఆన్ 19 : 20)**

## దైవదూత సమాధానం

ఆశ్చర్యంగా చూస్తున్న మర్యమ్‌కు దైవదూత తరపున సమాధానం లభించింది.

**"జరిగేది మాత్రం ఇదే. 'ఆ పని (పురుషుని అవసరం లేకుండా కేవలం ఒక స్త్రీ ద్వారానే మనిషిని సృష్టించటం) మాకు చాలా సులువు. మేము ఈసా ప్రవక్తను జనుల కోసం ఒక సూచనగా, మా ప్రత్యేక కృప (మా సందేశహరుని)గా చేయదలిచాము. ఇదొక నిర్ధారిత విషయం' అని నీ ప్రభువు సెలవిచ్చాడు"**

**(ఖుర్ఆన్ 19 : 21)**



ఇక్కడ అల్లాహ్ చెప్పదలచినదేమిటంటే; "మేము ఏది చేయగోరినా కష్టసాధ్యం కాదు. మేము ఆ బాలుణ్ణి సృష్టి ప్రక్రియలో ఒక అద్భుతంగా, ఓ కొత్త అవిష్కరణగా చేయదలిచాము. ఇంతకు మునుపు మేము మీ పితామహుడైన ఆదామును స్త్రీ, పురుషుడు లేకుండానే సృష్టించాము. మీ మాతృమూర్తి అయిన హవ్వాను కేవలం పురుషుని నుంచి సృష్టించాము. మీ అందరినీ స్త్రీ - పురుషుల జంట ద్వారా భూమిలో వ్యాపింపజేశాము. ఇప్పుడు ఈసా (యేసు) ను నాల్గవ తరహాలో - అంటే పురుషుడు లేకుండా కేవలం స్త్రీ ద్వారానే - సృష్టించి మా శక్తియుక్తులను మీకు చూపదలచాము. సృష్టికి సంబంధించిన ఈ స్వరూపాలు కూడా మా శక్తికి చిహ్నాలే.

## పురిటి నొప్పులు

**మర్యమ్ గర్భవతి అయింది. ఈ కారణంగా ఆమె ఏకాంతం కోసం దూర ప్రదేశానికి వెళ్ళిపోయింది.**

**ఆ తరువాత పురిటినొప్పులు ఆమెను ఒక ఖర్జూర చెట్టు క్రిందికి చేర్చాయి. "అయ్యో! నేను ఇంతకు మునుపే చచ్చిపోయివుంటే, లోకులు నన్ను మరచిపోయి ఉంటే బావుండునే!" అని ఆమె బాధపడసాగింది. *(ఖుర్ఆన్ 19 :22, 23)***

'నేను చచ్చిపోయినా బావుండేదే!' అని ఆమె చెప్పటం అర్థం

https://teluguislam.net

చేసుకోదగిన విషయమే. అన్నెంపున్నెం ఎరుగని తనకు గర్భం వచ్చింది. ఇప్పుడు పలువురు పలు ప్రశ్నలు వేస్తారు. తనకేం తెలీదు అంటే ఎవరూ నమ్మరు. ఒకప్పుడు ప్రజలు నన్ను ధర్మపరాయణు రాలిగా, పుణ్యవతిగా పొగిడేవారు. మరి ఇప్పుడు నాపై అపనిందవేస్తే ఎలా తట్టుకోగలను? అన్నది ఆమె బాధతో.

## ప్రసవం తర్వాత బలహీనత

మొత్తానికి మర్యమ్ పండంటి బిడ్డకు జన్మనిచ్చారు. యేసు ప్రవక్త దేవుడు కాదు, ఆయన కూడా మానవ మాత్రుడే అని చెప్పటానికి ఆయన పుట్టుకే ఓ సజీవ నిదర్శనం. అందరు మానవుల్లాగానే యేసు ప్రవక్త కూడా ఓ తల్లి కడుపున పుట్టారు. అందరు శిశువుల్లాగే ఆయన కూడా ఆ సమయంలో ఓ నిస్సహాయ ప్రాణి. తన తల్లి బలహీనతను చూస్తూ ఉండటం తప్ప ఆమెకు సహాయం చేయలేని బలహీన పసికందు. ఏదైనా విషయంలో ఆయనకు కొన్ని ప్రత్యేక శక్తి సామర్థ్యాలు ఉన్నాయంటే అవన్నీ ఆయన ప్రభువు, మర్యమ్ తల్లి ప్రభువు, మనందరి ప్రభువు, విశ్వాధినేత అయిన అల్లాహ్ ప్రసాదించినవే సుమా!

సరే; మొత్తానికి మర్యమ్ తల్లి యేసు ప్రవక్తకు జన్మనిచ్చి చాలా బలహీన స్థితిలో ఉన్నారు. ఇప్పుడామెకు ఆహారం కావాలి, నీళ్ళు కావాలి, అన్నింటినీ మించి ఈ ఆపద సమయంలో తనకు ధైర్యం



చెప్పేవాళ్ళు కావాలి. కరుణామయుడైన అల్లాహ్ ఆమెను ఆ సమయంలో కూడా నిస్సహాయురాలిగా వదలిపెట్టలేదు.

**దైవదూత (ఆ లోయ) క్రిందినుంచే ఆమెను పిలిచి ఇలా అన్నాడు: "బాధపడకు. నీ ప్రభువు నీ క్రింద ఒక నీటి ఊటను ప్రవహింపజేశాడు. అదిగో, ఆ ఖర్జూరపు మొదలును నీ వైపుకు ఊపు. తాజా ఖర్జూర పండ్లు నీపై రాల్తాయి."**

***(ఖుర్ఆన్ 19 : 24,25)***

కరుణామయుడైన అల్లాహ్ అద్భుతమైన రీతిలో ఆమె పాదాల క్రింద ఒక నీటి ఊటను సృష్టించాడు. ఎండిపోయిన చెట్టునుండి తాజా ఖర్జూర పండ్లను సమకూర్చాడు. పిలుపు ఇచ్చినవారు దైవదూత జిబ్రయీల్ (అ). ఆయన ఆ లోయ దిగువ భాగంనుంచి పిలిచారు.

**"ఇక (ఆకలివేస్తే) హాయిగా తిను, (దాహమైతే) త్రాగు, (పండంటి నీ బిడ్డను చూసుకుని) కన్నుల పండుగ చేసుకో. ఏ మనిషైనా నీకు ఎదురుపడితే, 'నేను కరుణామయుని కోసం ఉపవాస వ్రతం పాటిస్తున్నాను. ఈ రోజు నేను ఎవరితోనూ మాట్లాడను' అని (సైగలతో) చెప్పు."**

**(ఖుర్ఆన్ 19 : 26)**

https://teluguislam.net

ఆ చెప్పటం కూడా నోటితో కాదు, 'సంజ్ఞ'తో. అప్పట్లో ఉపవాస వ్రతమంటే అన్నపానీయాలను వదలిపెట్టి మౌనంగా ఉండటం అన్నమాట.

**ఆ తరువాత మర్యమ్ ఆ పసివాణ్ణి ఎత్తుకుని తన జాతి వారి వద్దకు వచ్చింది. (ఆమె ఒళ్ళో పసికందును చూసి సమాజం నిర్ఘాంతపోయింది).**

**"ఓ మర్యమ్! నువ్వు పెద్ద పాపం చేశావు. ఓ హారూన్ సోదరీ (హారూన్ కుటుంబ మహిళా)! నీ తండ్రీ చెడ్డవాడు కాడు. నీ తల్లి కూడా చెడు నడత గల స్త్రీ కాదే!" అని అందరూ అన్నారు.**

**మర్యమ్ తన పసిపిల్లవాని వైపు సైగ చేసి చూపించింది. "ఒడిలో ఉన్న ఈ పసికందుతో మేమెలా మాట్లాడగలం?" అన్నారు వారంతా. (ఖుర్ఆన్ 19 : 27-29)**

## పాలుతాగే పసికందు మాట్లాడటం

**(కాని ఆశ్చర్యంగా ఆ పసికందు మాట్లాడసాగాడు.) "నేను అల్లాహ్ దాసుడను. అల్లాహ్ నాకు గ్రంథం ఇచ్చాడు. నన్ను తన ప్రవక్తగా నియమించాడు" అన్నాడు ఆ పసివాడు.**

***(ఖుర్ఆన్ 19 : 30)***



అంటె నాకు గ్రంథం ఇవ్వటం, ప్రవక్తగా ఎన్నుకొవటం, అల్లాహ్ రాసిన విధిరాతలో నిర్ణయించబడి ఉంది.

**"నేనెక్కడున్నాసరే ఆయన నన్ను శుభవంతునిగా చేశాడు (అంటే నేనున్నచోట వస్తువులలో శుభం, సమృద్ధి కలుగుతుంది). నేను జీవించి ఉన్నంతకాలం నమాజు, జకాతులకు కట్టుబడి ఉండ మని ఆయన నాకు ఆదేశించాడు."**

**"ఇంకా - ఆయన నన్ను నా తల్లికి సేవచేసే వానిగా చేశాడు. నన్ను దౌర్జన్య పరునిగానూ, దౌర్భాగ్యునిగానూ చేయలేదు.**

***(ఖుర్ఆన్ 19 : 31,32)***

పసికందుగా ఉన్నప్పుడు యేసు పలికిన మాటల్ని కాస్త పరిశీలించండి. 'తల్లిసేవ చేసేవానిగా చేశాడు' అని అనటాన్నిబట్టి కూడా యేసు తండ్రి లేకుండా విశిష్ఠరీతిలో పుట్టించబడ్డారని తెలుస్తోంది. లేకపోతే ఈసా కూడా యహ్యా మాదిరిగా తల్లిదండ్రుల పట్ల ఉత్తమంగా వ్యవహరించేవాడుగా ఖరారు చేయబడేవారు. కాని యేసు విషయంలో కేవలం 'తల్లిసేవ' మాత్రమే ప్రస్తావించబడింది. ఇంకో విషయం ఏమిటంటే, తల్లిదండ్రుల పట్ల సేవాభావం లేని వ్యక్తిలో బలాత్కార ధోరణి, కాఠిన్యం ప్రబలుతాయని, తత్కారణంగా అతడు దౌర్భాగ్యుడవుతాడని పై ఆయతులోని చివరి భాగం మనకు బోధిస్తోంది. యేసు ప్రవక్త (అలైహి) ఇంకా ఇలా అన్నారు:

https://teluguislam.net

**“నేను పుట్టినరోజూ,(పునరాగమనం తర్వాత) నేను చనిపోయే రోజూ, ఆ తర్వాత (ప్రళయ దినాన) నేను సజీవినై తిరిగి లేపబడేరోజూ నాపై శాంతి కలుగుతుంది.”**

**ఇదీ మర్యమ్ కుమారుడైన ఈసా యదార్థ గాథ. ప్రజలు అనుమానంలో పడి వున్న సత్య వాక్కు ఇదే.**

***(ఖుర్‌ఆన్ 19 : 33, 34)***

దైవప్రవక్త యేసు (ఈసా)కు సంబంధించిన వాస్తవ విషయం ఇది! యూదులు, క్రైస్తవులు యేసు గురించి చెబుతున్నటువంటి విషయాలు నిజం కావు. వారిలో కొందరు మర్యమ్ కుమారుడైన యేసును తెగనాడితే, మరికొందరు ఆయన పట్ల భక్తిలో హద్దులు దాటిపోయారు. యూదులు ఆయనను అసలు దైవప్రవక్తే కాదన్నారు, ఆయన్ని బూటకపు ప్రవక్తగా ఖరారు చేశారు. మరోవైపు క్రైస్తవులు ఆయన్ను పొగడటంలో హద్దులు మీరిపోయారు. ఆయన్ను దేవునిగా, దైవకుమారునిగా చేసుకున్నారు. వాస్తవానికి వారు ఆయన విషయంలో సందిగ్ధానికి లోనై ఉన్నారు.

★ యేసు చనిపోలేదు. శిలువపైకి ఎక్కించబడనూలేదు. ఆయన ఆకాశ లోకాలకు ఎత్తుకోబడ్డారు. ప్రళయానికి పూర్వం ఆయన ప్రపంచంలోకి మళ్ళీ దిగుతారు. దానినే ‘పునరాగమనం’ అన్నారు. దీన్ని గురించి రాబోయే పేజీల్లో మరింత వివరంగా రానున్నది.



# 7

# ఇది అద్భుతమైతే అది మహా అద్భుతం కదా!

**యేసు ప్రవక్త (అలైహి) తండ్రి లేకుండా జన్మించినంత మాత్రాన ఆయన్ని దైవకుమారునిగా భావించినట్లయితే తల్లి తండ్రి ఇరువురూ లేకుండా పుట్టించబడిన మొట్ట మొదటి మానవుడు ఆదం (అలైహి)ని ఇంకా ఏమని భావించాలి? - దివ్యఖుర్‌ఆన్ సూటిగా అడుగుతున్న ప్రశ్న.**

https://teluguislam.net

## చాలా సాధారణ వాస్తవం

**అల్లాహ్‌కు సంతానం ఉండటం అనేది ఎంత మాత్రం తగదు. ఆయన (మానవులు కలిగి ఉండే జననం, మరణం, సంతానం, ఆకలి, నిద్ర మొదలగు లోపాల నుంచి) పరమ పవిత్రుడు. ఆయన ఏ పనినైనా చేయాలని సంకల్పించుకున్నప్పుడు 'అయిపో' అని ఆజ్ఞాపిస్తాడు. వెంటనే అది అయిపోతుంది.**

***(19 : 35)***

ఏ దేవునిలోనయితే ఈ గొప్ప గుణం, అసామాన్య శక్తి ఉంటుందో అతనికి సంతానం అవసరం ఏముంటుంది? తండ్రి లేకుండా ఓ జీవిని సృష్టించటం ఆయనకు కష్టసాధ్యమా? అల్లాహ్‌కు కుమారుడు ఉన్నాడని చెప్పేవారు, యేసు విశిష్ఠ జననాన్ని నిరాకరించేవారు నిజానికి అల్లాహ్ యొక్క అసామాన్య శక్తిసామర్థ్యాలను త్రోసిపుచ్చినట్లే లెక్క.

## యేసు ఏం చెప్పారు?!

**నిశ్చయంగా నా ప్రభువు, మీ ప్రభువు (మనందరి ప్రభువు) అల్లాహ్ మాత్రమే. కనుక ఆయన్నే ఆరాధించండి. ఇదే రుజుమార్గం (అని యేసు బోధించారు). *(19 : 36)***



## యేసు పుట్టుక అద్భుతమైతే ఆదం పుట్టుక అంత కన్నా అద్భుతం

**అల్లాహ్ దృష్టిలో ఈసా ఉదాహరణ ఆదం ఉదాహరణ వంటిదే. అల్లాహ్ ఆదంను మట్టితో తయారు చేసి 'అయిపో' అని ఆజ్ఞాపించగానే అతను (మనిషిగా) అయి పోయాడు.**

***(ఖుర్‌ఆన్ 3 : 59)***

మర్యమ్ కుమారుడైన యేసు (ఈసా) తండ్రి లేకుండానే జన్మించారు. ఇది అల్లాహ్ తరఫున లోకానికి ఒక సూచన. ఆది మానవుడైన ఆదంను తల్లి, తండ్రి-ఇద్దరూ లేకుండానే పుట్టించిన అల్లాహ్, హవ్వాను ఆదం యొక్క ప్రక్కటెముక నుంచి సృష్టించిన అల్లాహ్‌యే యేసును ఈ విధంగా సృష్టించాడు. ఇవన్నీ అల్లాహ్ సూచనలు. ఆయన తలచుకుంటే ఏదీ అసాధ్యం కాదు.

## ఆ తల్లీ కుమారులు ఇరువురూ లోకానికి సూచనలు

**అల్లాహ్ ఇలా అంటున్నాడు:**

**మేము మర్యమ్ కుమారుడైన యేసునీ, ఇంకా అతని తల్లి మర్యమ్‌ను కూడా (లోకవాసులందరి కోసం మా శక్తి సామర్థ్యా**

https://teluguislam.net

లకు) సూచనగా చేశాము. వారిద్దరికీ (బైతుల్ మఖ్దిస్, అంటే జెరూసలేం క్షేత్రంలోని) ఒక ఎత్తయిన ప్రదేశంలో ఆశ్రయం కల్పించాము. అది ప్రశాంతమైన స్థలం, సెలయేరులు పారే ప్రదేశం. *(ఖుర్‌ఆన్ 23 : 50)*



# 8

# దైవ ప్రవక్తగా ...

ఈసా (యేసు) -అలైహి- జీవితంలోని అతి ముఖ్యమైన, సందేశాత్మక దశ ఇక్కణ్ణుంచి ప్రారంభమవుతుంది.

https://teluguislam.net

## యేసు ప్రవక్తకు ఇంజీలు గ్రంథం ప్రసాదించబడింది

ప్రవక్త యేసు (అలైహి) పెరిగి పెద్దయిన కొద్దీ ఆయన ప్రవక్త పదవికి సంబంధించిన నిదర్శనాలు ఒక్కొక్కటిగా బహిర్గతం కాసాగాయి. ఆయన పెద్దయిన తర్వాత అల్లాహ్‌దూత జిబ్రయీల్ ఆయన వద్దకు వచ్చి ఇంజీల్ గ్రంథాన్ని ఇచ్చారు. దైవగ్రంథమైన ఇంజీల్ అంతకు ముందు ఈ లోకంలో అవతరించిన అల్లాహ్ సందేశాలను అన్నింటినీ ధృవీకరించిన గ్రంథం.

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:
**అంతకు మునుపు ప్రవక్తల తరువాత మేము మర్యమ్ కుమారుడగు ఈసాను (ఆయన జాతి ప్రజలవద్దకు) పంపాము. ఆయన తనకు పూర్వం (మూసా ప్రవక్తపై అవతరించిన) తౌరాతు గ్రంథాన్ని సత్యమని ధృవీకరించేవాడు. మేమతనికి ఇంజీలు గ్రంథాన్ని ఇచ్చాము. అందులో మార్గదర్శకత్వమూ, జ్యోతీ ఉండేవి. అది తనకు ముందున్న తౌరాతు గ్రంథాన్ని ధృవీకరించేది. అంతేకాదు, అది దైవభీతి కలవారికి ఆసాంతం మార్గదర్శిని మరియు హితబోధిని కూడా.** ***(ఖుర్‌ఆన్ 5 : 46)***

దైవప్రవక్త యేసు (అలైహిస్సలాం) గారికి, ఆయనకు మునుపు వచ్చిన ప్రవక్తలకు మధ్య ఎక్కువ అంతరం లేదు. తనకు ముందు



పంపబడిన తౌరాతు గ్రంథాన్ని యేసు(ఈసా) ప్రవక్త ధృవీకరించారు. ఆయన తౌరాతు గ్రంథాన్ని అసత్యమని కొట్టిపారేయలేదు.

దీనిద్వారా యేసు సత్యవంతుడైన ప్రవక్త అనీ, మూసాను పంపిన అల్లాహ్‌యే ఆయన్ని కూడా పంపాడని రుజువు అవుతున్నది. అప్పటికి యూదులు తమ ప్రవక్త మూసా లేక మోషే (అలైహి) తీసుకువచ్చిన తౌరాత్ గ్రంథానికి చాలా దూరమైపోయారు. అందు కని వారు ఈసా (యేసు)ను ధిక్కరించటమే గాక, ఆయన్ని అవమానపర్చారు. ధర్మభ్రష్టుడని గోల కూడా చేశారు. నిజం ఏమిటంటే అప్పటికి యూద మతపండితులు ధర్మాన్ని ఆచరించటం మానేసి కేవలం సంపదను కూడబెట్టటంలో మునిగిపోయారు. ఆరాధనాలయాల నిర్మాణం పేరిట ప్రజల నుంచి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసేవారు. కాని ఆ సొమ్ము మొత్తాన్ని తమ స్వార్థం కోసం ఉపయోగించుకునేవారు. అలాంటి సందర్భాల్లో ఇస్లాం ధర్మ పునరుద్ధరణ కోసం అల్లాహ్ యేసు (ఈసా) ప్రవక్త (అలైహి)ని ఈ లోకానికి పంపించాడు. ఆయనకు ఇంజీలు దివ్యగ్రంథాన్ని ప్రసాదించి సన్మార్గానికి దూరమైన ఇస్రాయీల్ జాతిప్రజలకు మళ్ళీ మార్గదర్శకత్వం అందే ఏర్పాటు చేశాడు. యేసు (ఈసా) ప్రవక్త (అలైహి) కూడా తనపై మోపబడిన ప్రవక్త పదవీ బాధ్యతలను అత్యుత్తమ రీతిలో నిర్వర్తించారు.

https://teluguislam.net

# 9

# మోషే ప్రవక్తకు - ముహమ్మద్ (స)కు మధ్య సంధానకర్త

ఈసా (యేసు) -అలైహి- చేసిన సత్యధర్మ ప్రచారంలో మనకు ముఖ్యంగా మూడు విషయాలు కనిపిస్తాయి. (1) తనకు పూర్వం అవతరించిన మూసాప్రవక్త గ్రంథం తౌరాత్‌ను ధృవీక రించటం. (2) తనపై అవతరించిన ఇంజీలు గ్రంథ బాధ్యత లను నిర్వర్తించటం. (3) తన తర్వాత రాబోయే అంతిమప్రవక్త ముహమ్మద్ (సఅసం) గురించి లోకానికి శుభవార్తను అంద జేయటం.



## అల్లాహ్‌ధర్మం వైపు ప్రజలకు పిలుపు (దావత్)

నిజానికి ఈసా ప్రవక్త తన ప్రజలకు ఎంతో కాలం అల్లాహ్ సందేశాన్ని అందజేశారు. అప్పటి ప్రజా జీవితానికి అవసరమైన ప్రతీ విషయాన్ని ఆయన కూలంకషంగా వివరించారు. ధర్మంలోని స్థూలమైన, సూక్ష్మమైన అంశాలన్నీ తన అనుచర సమాజానికి ఉపదేశించారు. అయితే ఆయన సందేశం మొత్తాన్ని మూడు ముక్కల్లో అర్థం చేసుకోవచ్చు.

1) యేసు ప్రవక్త తనకు పూర్వం వచ్చిన మూసా ప్రవక్త గ్రంథాన్ని ధృవీకరించారు.

2) అల్లాహ్ తనపై మోపిన ఇంజీలు గ్రంథ బాధ్యతను నెరవేర్చారు.

3) చివరగా తన తర్వాత రాబోయే ఒక ప్రవక్త ముహమ్మద్ (స)ను గురించి కూడా లోకానికి శుభవార్తను అందజేశారు.

యేసు ప్రవక్త ఈ సందేశం అందజేసిన తర్వాత ఏం జరిగింది? సాధారణంగా ప్రవక్తల పట్ల ఏం జరుగుతుందో ఆయన పట్ల కూడా అదే జరిగింది. అతికొద్ది మంది తప్ప అత్యధిక ప్రజానీకం ఆయన సందేశాన్ని తేలిగ్గా కొట్టిపారేసింది. క్రింది దివ్య

https://teluguislam.net

ఖుర్‌ఆన్ వాక్యాల్లో ఆ విషయాలన్నీ ఎంత చక్కగా పొందుపరచ బడ్డాయో చూడండి.

**"ఓ ఇస్రాయీలు సంతతివారలారా! నేను మీ వైపు అల్లాహ్ తరపున పంపబడిన ప్రవక్తను. నాకు పూర్వం వచ్చిన తౌరాతు గ్రంథాన్ని ధృవపరుస్తున్నాను. నా తరువాత రాబోయే ఒక ప్రవక్తను గురించి(అంతిమ దైవ సందేశహరులు ముహమ్మద్-స- గురించి) శుభవార్తను ఇస్తున్నాను. అతని పేరు అహ్మద్ అయి ఉంటుంది" అని మర్యమ్ కుమారుడైన ఈసా (తన జాతి ప్రజలకు) చెప్పినప్పటి సంగతి గుర్తుచేసుకోదగినది. తీరా అతను స్పష్టమైన నిదర్శనాలను (మహిమలను, ఇంజీల్ గ్రంథ ప్రవచనాలను) తీసుకువచ్చినప్పుడు, "ఇది పచ్చి ఇంద్రజాలం" అని వారు అన్నారు. (ఆయన జాతి ప్రజలు సత్య సందేశాన్ని మంత్రవిద్య అని చెప్పి తేలిగ్గా కొట్టి పారేశారు).**

***(ఖుర్‌ఆన్ 61 : 6)***

యేసు (ఈసా) ప్రవక్త తౌరాతు గ్రంథాన్ని ధృవీకరించారు. అంటే ఆయన తన ప్రజలతో ఇలా అన్నారు: నేను ఈనాడు మీకు ఏ సందేశం అందజేస్తున్నానో తౌరాతు సందేశం కూడా అదే. అంటే నాకు పూర్వం తౌరాతు గ్రంథం తెచ్చిన ప్రవక్త (మూసా) అయినా, ఇంజీలు గ్రంథాన్ని తెచ్చిన నేనయినా - మేమిద్దరం చెప్పేది ఒకే మాట. మేమిద్దరం నడిచేది ఒకే బాట. అందుచేత మీరు మూసా, హారూను, దావూదు, సులైమాను ప్రవక్తలను నమ్మి నడుచుకున్నట్లే నన్ను కూడా నమ్మి నడవండి. ఎందుకంటే నేను తౌరాతును సత్యమని ధృవీకరిస్తున్నాను. ఆ గ్రంథాన్ని త్రోసిపుచ్చటం లేదు.



దైవప్రవక్త యేసు (అ) తన సందేశ ప్రచార ఉద్యమాన్ని కొనసాగించారు. నిర్విరామంగా ప్రజలను అల్లాహ్ మార్గం వైపుకు ఆహ్వానిస్తూ వున్నారు. యూదులు కూరుకుపోయిన చెడుల గురించి వివరిస్తూ వారిని మందలించేవారు. యూద మతపెద్దల కపట విధానాలను విమర్శించేవారు. వారి నైతిక పతనం పట్ల వారిని హెచ్చరిస్తూ ఉండేవారు. కాని యూద మతపెద్దలు ప్రవక్త క్రీస్తు హితబోధను పెడచెవిన పెట్టారు. పైగా ఆయనకు శత్రువులై పోయారు. తమ విలాసవంతమైన జీవితాలకు ప్రమాదం ముంచుకు వచ్చిందని భయపడ్డారు. సత్యాన్ని అణచివేయటానికి అన్ని విధాలా ఎత్తుగడలకు పాల్పడ్డారు.

https://teluguislam.net

# 10

## "అహ్మద్.....
## నా తర్వాత రాబోయే ప్రవక్త"

తన సందేశ ప్రచారం (దావత్)లో భాగంగా యేసు (ఈసా) ప్రవక్త (అలైహి) ఈ లోకానికి తెలియజేసిన చివరి అంశం ఇది. తన తర్వాత ఈ లోకానికి ఒక అంతిమ ప్రవక్త రానున్నారని యేసు ప్రవక్త (అలైహి) ఏనాడో తెలియజేశారు. ఆయన తర్వాత ఐదున్నర శతాబ్దాలకు మక్కా నగరంలో ముహమ్మద్ (స) పుట్టుకతో యేసు చెప్పిన భవిష్యవాణి నెరవేరింది.



## అహ్మదే ముహమ్మద్
## ముహమ్మదే అహ్మద్

**(యేసు ప్రవక్త అన్నారు:) నా తరువాత రాబోయే ఒక ప్రవక్తను గురించి (అంతిమ దైవ సందేశహరులు ముహమ్మద్-స-గురించి) శుభవార్తను ఇస్తున్నాను. అతని పేరు అహ్మద్ అయి ఉంటుంది" *(ఖుర్ఆన్ 61 : 6)***

దైవప్రవక్త యేసు (అ) తరువాత రాబోయే అంతిమ ప్రవక్త ముహమ్మద్ (సఅసం) గురించి పై ఆయతులో శుభవార్త ఇవ్వబడింది. దైవప్రవక్త (స) వారి మరో పేరు "అహ్మద్". పై ఆయతులో ఆయన్ను ఆ నామంతోనే పేర్కొనటం జరిగింది.

ముహమ్మద్ (సఅసం) వారు ఇలా చెబుతుండేవారు: "నేను నా పితామహుడైన ఇబ్రాహీము ప్రార్థనా ఫలాన్ని. యేసు ఇచ్చిన శుభవార్తకు ప్రతీకని" (ఐసరుత్తఫాసీర్ గ్రంథ ఆధారంగా).

మొత్తానికి తెలిసింది ఏమిటంటే, అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (స) గురించిన భవిష్యవాణి యేసు ప్రవక్త (అలైహి) సందేశంలోనే అంతర్భాగంగా ఉండేది. కనుక ముహమ్మద్ (స)ను విశ్వసించి అనుసరించినవారే దైవప్రవక్త యేసు (అలైహి)కు నిజమైన అనుయాయులు. ముహమ్మద్ (స)ను విశ్వసించకుండా తాము యేసు అనుచరులమని చెప్పుకుంటే అది హాస్యాస్పదం అవుతుంది.

https://teluguislam.net

# 11

# సహచరులు, మద్దతుదారులు

# (హవారీలు)

"హవారీలు" అంటే దైవప్రవక్త యేసు (అలైహిస్సలాం)ను విశ్వసించి, ఆయనకు మద్దతుగా నిలిచిన అనుయాయులు. వారు మొత్తం 12 మంది అని చెప్పబడుతోంది.



## అనుయాయుల అపూర్వ విధేయతా భావం

యేసు (ఈసా) ప్రవక్త అనుయాయుల అపూర్వ విధేయతా భావం గురించి దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా తెలియజేస్తున్నాడు:

"మీరు నన్నూ, నా ప్రవక్తనూ విశ్వసించండి" అని నేను హవారీలకు ఆజ్ఞాపించినప్పుడు, "మేము విశ్వసించాము, మేము పూర్తిగా విధేయులమయ్యాము అన్నదానికి నువ్వు సాక్షిగా ఉండు" అని వారన్నారు. *(ఖుర్ఆన్ 5 : 111)*

## హవారీలకు (మద్దతుదారులకు) పిలుపు

అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

మర్యమ్ కుమారుడైన ఈసా తన హవారీలతో (మద్దతుదారులతో), "అల్లాహ్ మార్గంలో నాకు సహాయపడగల వారెవరు?" అని అన్నపుడు, "అల్లాహ్ మార్గంలో మేము సహాయపడతాము" అని హవారీలు సమాధానమిచ్చారు. తరువాత ఇస్రాయీలు సంతతివారిలో ఒక వర్గం వారు (ఈసా సందేశాన్ని) విశ్వసించగా, మరొక వర్గం వారు తిరస్కరించారు. అప్పుడు మేము విశ్వసించిన వారికి వారి శత్రువులకు వ్యతిరేకంగా తోడ్పడ్డాము. తత్ఫలితంగా వారు గెలుపొందారు. *(61 : 14)*

https://teluguislam.net

ఇక్కడ తిరస్కరించిన వారంటే యూదులు. వారు దైవప్రవక్త యేసును కేవలం తిరస్కరించటంతోనే ఆగలేదు. ఆయన తల్లి మర్యమ్‌పై ఘోర అభాండం కూడా మోపారు.

కొంతమంది చరిత్రకారుల ప్రకారం దైవప్రవక్త యేసు(అలైహిస్సలాం)ను అల్లాహ్ ఆకాశం పైకి తీసుకున్నప్పుడు ఆయన అనుయాయుల మధ్య విభేదం పొడసూపింది. అంటే వారి మధ్య చీలిక వచ్చింది. యేసు రూపంలో అల్లాహ్‌యే భువిపై అవతరించాడనీ, ఇప్పుడాయన ఆకాశం పైకి వెళ్ళిపోయాడని ఒక వర్గం వాదించింది. 'యాఖూబియా' వర్గం ఈ వాదన చేసింది. యేసు అల్లాహ్ కుమారుడని, తండ్రి తన కుమారుణ్ణి గగనానికి పిలుచుకున్నాడని 'నస్తూరియా' వర్గం వాదించింది. ఈసా (యేసు) అల్లాహ్ దాసుడనీ, అల్లాహ్ ప్రవక్త అని మూడో వర్గం వాదించింది. మూడవ వర్గం వాదనే సరైనది.

ఆ తర్వాత అల్లాహ్ అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (స)ను పుట్టించి, అసత్యవాదులకు విరుద్ధంగా వారిలోని చివరి వర్గానికి సాయం చేశాడు. క్రైస్తవుల్లోని ఈ మూడవ వర్గం ముహమ్మద్ ప్రవక్త (స)ను కూడా విశ్వసించింది. వారి దగ్గరున్న సత్యబలం కారణంగా అల్లాహ్ వారికి ఇతర అవిశ్వాసులపై కూడా ఆధిక్యతను ఇచ్చాడు. ప్రళయదినానికి ముందు యేసు (అలైహిస్సలాం) భువిపైకి



దిగివచ్చినప్పుడు ఈ ఆధిక్యత మరింతగా స్పష్టమవుతుంది. దైవ ప్రవక్త ముహమ్మద్ (స) వారి ప్రవచనాలలో ఈ విషయం చాలా వివరంగా ఉంది.

పై సంఘటనే దివ్య ఖుర్‌ఆన్‌లో ఇంకోచోట మరింత వివరంగా వచ్చింది.

**తనజాతి వారిలోని తిరస్కార వైఖరిని, (ఇంకా యూదుల తరఫు నుంచి తనకు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్రలను) పసిగట్టిన తరువాత ఈసా, "అల్లాహ్ మార్గంలో నాకు తోడ్పడేవారెవరు?" అని పిలిచారు. అందుకు హవారీలు ప్రతిస్పందిస్తూ, "ఓ ఈసా! అల్లాహ్ మార్గంలో మేము (మీకు) తోడ్పడతాము. మేము అల్లాహ్‌ను విశ్వసించాము. మేము విధేయులమయ్యాము. ఈ విషయానికి మీరు సాక్షులుగా ఉండండి" అన్నారు.**

**(అంతేకాదు, హవారీలు ఇంకా ఇలా కూడా ప్రార్థించారు:) "ప్రభూ! నీవు అవతరింపజేసిన దాన్ని మేము విశ్వసించాము. మేము నీ ప్రవక్త (ఈసా)ను అనుసరించాము. కనుక (అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దేవుడు లేడు అని సాక్ష్యమిచ్చే) సాక్షుల జాబితాలో మా పేర్లు కూడా వ్రాసుకో."** ***(ఖుర్‌ఆన్ 3 : 52, 53)***

https://teluguislam.net

# 12

# మహిమలు, అనుగ్రహాలు

యేసు ప్రవక్త జీవితం మొత్తం మహిమలమయం. ఆయన పుట్టుక ఈ లోకంలో ఒక అద్భుతం. పసికందుగా ఉన్నప్పుడు ఆయన ప్రజలతో మాట్లాడగలగటం మహాద్భుతం. యేసు ప్రవక్త జీవితంలో ఇటువంటి మహిమలు, మహత్యాలు కోకొల్లలు.

వాటిని చూసి సహజంగానే చాలామంది ఆయన మానవుడు కారనీ, సాక్షాత్ దేవుడే ఇహలోకానికి దిగివచ్చాడని భ్రమించారు. నిజానికి ఆ మహిమలు యేసు ప్రవక్త ఈ లోకంలో తన ప్రవక్తా పదవిని నిరూపించుకోవటానికి పరమప్రభువైన అల్లాహ్ ఆయనకు ప్రసాదించిన అనుగ్రహాలు. బహుశా ప్రజల్లో అటువంటి అపార్థాలు కలుగరాదనేనేమో యేసు ప్రవక్త (అలైహి) పదేపదే "అల్లాహ్ ఆజ్ఞతో" అని జపిస్తుండేవారు.



యేసు ప్రవక్తకు అల్లాహ్ మహత్యాలు ప్రదర్శించే శక్తిని ప్రసాదించాడు. ఆయన తన స్నేహితులతో మాట్లాడుతూ, వారి కొరకు వారి ఇండ్లల్లో ఏం భోజనం సిద్ధంగా ఉన్నదో చెప్పేవారు. వారు ఎక్కడ ఏది దాచి ఉంచారో కూడా చెప్పేసేవారు. ప్రజల ముందు ఆయన ఇలా ప్రకటించారు:

**"నేను మీ వద్దకు మీ ప్రభువు (అల్లాహ్) దగ్గరి నుంచి సూచన (మహిమల)ను తీసుకువచ్చాను. నేను మీ కోసం పక్షి ఆకారం ఉన్న ఒక మట్టి బొమ్మను తయారు చేసి అందులో ఊదుతాను. అల్లాహ్ ఆజ్ఞతో అది పక్షి అవుతుంది. ఇంకా అల్లాహ్ ఆజ్ఞతో నేను పుట్టుగ్రుడ్డిని, కుష్ఠు రోగిని బాగుచేస్తాను. మృతులను బ్రతికిస్తాను. మీరు తినే వాటినీ, మీరు మీ ఇండ్లలో నిలువచేసి ఉంచిన వాటిని గురించి (కూడా) చెబుతాను. మీరే గనక విశ్వసించేవారైతే ఇందులో మీ కొరకు గొప్ప సూచన ఉంది."**

**(ఖుర్ఆన్ 3 : 49)**

అన్నట్టుగానే ఆయన మట్టితో ఒక పక్షిని తయారు చేసి దానిలోకి ఊదారు. అల్లాహ్ అభీష్టంతో ఆ మట్టిపక్షి ప్రాణం పోసుకుంది. ఆయన గుడ్డివారికి చూపువచ్చేలా చేశారు. చెవిటివారికి వినికిడి శక్తి వచ్చేలా చేశారు. కుష్టువ్యాధిగ్రస్తులకు వ్యాధి నయమయ్యేలా చేశారు. మరణించినవారు ప్రాణం పోసుకునేలా చేసి చూపించారు.

https://teluguislam.net

ఇవన్నీ ఆయన అల్లాహ్ అభీష్టంతో మాత్రమే చేసి చూపించ గలిగారు.

యేసు ప్రవక్త ప్రదర్శించిన ఈ మహత్యాలన్నీ అల్లాహ్ ఆయనకు ప్రసాదించిన అనుగ్రహాలని వేరుగా చెప్పనవసరం లేదు. రేపు ప్రళయదినాన కూడా ఆ మహిమలన్నీ తన అనుగ్రహాలేనని అల్లాహ్ స్వయంగా యేసు ప్రవక్త (అలైహి) నోట ఒప్పిస్తాడు.

## ఈసా ప్రవక్తకు అల్లాహ్ తన అనుగ్రహాలను గుర్తుచేయటం

ప్రళయ దినాన అల్లాహ్ (యేసు ప్రవక్తను) ఈ విధంగా అడుగుతాడు : "మర్యమ్ కుమారుడవైన ఓ ఈసా! నేను నీకూ, నీ తల్లికి ప్రసాదించిన అనుగ్రహాన్ని జ్ఞప్తికి తెచ్చుకో. అప్పుడు రూహుల్ ఖుదుస్ (జిబ్రయీల్ దూత) ద్వారా నేను నీకు సహాయం చేశాను. నీవు ఊయలలో ఉన్నప్పుడు, పెద్ద వాడైన తరువాత కూడా ప్రజలతో మాట్లాడేవాడివి.

**(ఖుర్ఆన్ 5 : 110)**

యేసు ప్రవక్త పుట్టినప్పుడు జరిగిన వింత మహిమ ఇది. పసికందు అయిన యేసును ఎత్తుకుని మర్యమ్ (అలైహస్సలాం) తన జాతి ప్రజల వద్దకు వచ్చినప్పుడు, వారు ఆ పసివాణ్ణి చూసి ఆశ్చర్య



పోయారు. ఆయన పుట్టుక గురించి ప్రజలు రకరకాల ప్రశ్నల వర్షం కురిపించసాగారు. తల్లడిల్లిన ఆ తల్లి ఆ పసివాని వంక చూడగా, పాలు త్రాగే వయసులోనే ఆ బాలుడు అల్లాహ్ ఆజ్ఞతో తన జాతి జనులతో మాట్లాడాడు. 'పెద్దవాడైన తరువాత కూడా సంభాషించాడు' అంటే ప్రవక్తగా నియుక్తుడైన పిమ్మట అల్లాహ్ సందేశాన్ని అందజేశాడని అర్థం.

అప్పుడు నేను నీకు గ్రంథాన్నీ, (వాస్తవాలను అర్థం చేసుకునే) వివేకాన్నీ, తౌరాతునూ, ఇంజీలునూ నేర్పాను. అప్పుడు నీవు నా అనుమతితో, మట్టితో పక్షి ఆకారం లాంటిదాన్ని తయారు చేసి, అందులోకి ఊదగానే నా అనుమతితో అది (నిజంగానే) పక్షి అయిపోయేది. అలాగే నీవు నా అనుమతితో పుట్టుగుడ్డినీ, కుష్టు రోగినీ బాగుచేసే వాడివి. నా అనుమతితో మృతులను లేపి నిలబెట్టే వాడివి. నీవు స్పష్టమైన నిదర్శనాలతో (మహిమ లతో) ఇస్రాయీలు వంశీయుల వద్దకు వెళ్ళినపుడు, 'ఇది స్పష్టమైన మాయాజాలం తప్ప మరేమీ కాదు' అని వారిలోని సత్య తిరస్కారులు చెప్పారు. ఆ సమయంలో మేము వారిని నీ నుంచి ఆపాము. (వారి హత్యా ప్రయత్నాల నుంచి నిన్ను కాపాడాము.) **(ఖుర్ఆన్ 5 : 110)**

ప్రవక్త మాటలను ధిక్కరించేవారు సాధారణంగా అతను చూపే

https://teluguislam.net

సూచనలను, మహిమలను జాల విద్య అని చెప్పి తేలిగ్గా కొట్టి పారేస్తారు. నిజానికి జాలవిద్య తాంత్రిక విద్యలకు సంబంధించినది. దైవప్రవక్తలు ఇలాంటి మంత్రతంత్రాల జోలికి అసలుపోరు. ప్రవక్తల ద్వారా ప్రస్ఫుటమయ్యే మహిమలు సర్వాధికారి అయిన అల్లాహ్ శక్తికి ప్రబల తార్కాణంగా ఉంటాయి. ఎందుకంటే ఈ మహిమలు అల్లాహ్ ఆజ్ఞతోనే ఉనికిలోకి వస్తాయి. వాటి వెనుక అల్లాహ్ పరమార్థం ఉంటుంది. ఏ ప్రవక్త అయినా తాను కోరినప్పుడల్లా అల్లాహ్ ఆజ్ఞతో నిమిత్తం లేకుండా మహిమలను చూపలేడు. అందుకే యేసు గారి మహిమల ప్రస్తావన వచ్చినప్పుడు అల్లాహ్ నాలుగుసార్లు **'నా అనుమతితో'** అని చెప్పాడు. ప్రవక్త ఈసా ఏ మహిమను చూపినా అది తన ఆజ్ఞమేరకే జరిగిందని అల్లాహ్ స్పష్టం చేశాడు.

## విందులో మహత్యం

ప్రవక్త యేసు తన శిష్యులతో సహా ప్రతి పట్టణాన్ని సందర్శించి అల్లాహ్ సందేశాన్ని ప్రచారం చేయటం ప్రారంభించారు. ఆయన శిష్యులు సంఖ్యలో చాలా తక్కువ మంది కాని ఆయన కోసం దృఢంగా నిలబడే మద్దతుదారులు. ఈ ప్రయాణాల్లో ఒకానొక సందర్భంలో యేసు శిష్యులు ఆయన్ను ఒక మహిమను చూపించాలని కోరారు. అద్భుతమైన ఆ సంఘటనను దివ్య ఖుర్ఆన్ ఇలా చిత్రీకరించింది:



**"మర్యమ్ కుమారుడవైన ఓ ఈసా! నీ ప్రభువు (అల్లాహ్) మా కోసం ఆహార పదార్థాలతో నిండిన ఒక పళ్లాన్ని ఆకాశం నుంచి దింపగలడా?" అని హవారీలు అడిగిన సందర్భం జ్ఞాపకం చేసుకోదగినది. అప్పుడు ఈసా, "మీరే గనక విశ్వాసులైతే (ఇలాంటి కోరికలు కోరే విషయంలో) అల్లాహ్‌కు భయపడండి" అన్నాడు.** ***(ఖుర్ఆన్ 5 : 112)***

ఒకానొక సందర్భంలో దైవప్రవక్త ఇబ్రాహీం కూడా ఇలాగే మరణానంతర జీవితాన్ని కళ్ళారా చూడాలనుకుంటున్నానని అల్లాహ్‌ను కోరారు. (దీని ప్రస్తావన అల్ బఖర (2వ) సూరా 260వ వాక్యంలో ఉంది చూడండి). అదే విధంగా హవారీలు తమ ఆత్మ తృప్తికోసం ఇలాంటి ఒక భోజన పళ్ళాన్ని ఆకాశం నుంచి దించమని ఈసా ప్రవక్తను కోరారు.

అప్పుడు యేసు ప్రవక్త తన శిష్యులతో ఇలా అన్నారు: మీరు ఇలాంటి విపరీతమైన కోర్కెలు కోరకండి. ఇలాంటి కోర్కెలు మీ పాలిట పరీక్షగా పరిణమించవచ్చు. మీ కోరిక మేరకు ఒకవేళ ఇలాంటి మహిమ మీకు చూపించబడిన తరువాత కూడా మీరు విశ్వాసంలో బలహీనులుగా మారితే, అది మీ శిక్షకు కారణంగా మారవచ్చు. అందుకే మీరు ఇలాంటి విపరీతమైన డిమాండ్లు చేసి అల్లాహ్ ఆగ్రహాన్ని కొనితెచ్చుకోకండి. అల్లాహ్‌కు భయపడండి అని యేసు (అలైహిస్సలాం) హవారీలకు నచ్చజెప్పారు.

https://teluguislam.net

దానికి హవారిలు ఇలా అన్నారు: "అందులోని ఆహారాన్ని తినాలని, తద్వారా మా మనసులు సంతృప్తి చెందాలనీ, నీవు మాకు చెప్పినదంతా సత్యమనే నమ్మకం మాలో మరింత పెరగాలనీ, (అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దేవుడు లేడు అని) సాక్ష్యమిచ్చేవారం కాగలగాలనీ మేము కోరుకుంటున్నాము."

అప్పుడు మర్యమ్ కుమారుడగు ఈసా అల్లాహ్‌ను ఇలా వేడుకున్నారు: "ఓ అల్లాహ్! మా ప్రభూ! ఆకాశం నుంచి మాపై ఆహారంతో నిండిన పళ్లాన్ని దించు. దాన్ని మా కొరకు, అనగా మాలోని తొలివారు, తుది వారందరికీ సంతోషకరమైన విషయం (పండుగ) కావాలి. ఇంకా నీ తరఫున అది ఒక సూచన కాగలగాలి. నీవు మాకు ఆహారం ప్రసాదించు. నీవు అందరికన్నా శ్రేష్ఠమైన ఆహార ప్రదాతవు."

దానికి అల్లాహ్ ఇలా జవాబిచ్చాడు: "సరే, ఆ ఆహారాన్ని నేను మీపై అవతరింపజేస్తాను. మరి ఆ తరువాత కూడా మీలో ఎవరయినా అవిశ్వాసానికి పాల్పడితే లోకంలో ఎవరికీ విధించనటువంటి శిక్షను వారికి విధిస్తాను."

*(ఖుర్‌ఆన్ 5 : 113 - 115)*



# 13

# గత ప్రవక్తల మార్గంలోనే

బహుదైవారాధనలో పీకల దాకా కూరుకుపోయిన తన జాతి ప్రజలను నూహ్ ప్రవక్త 950 యేండ్లు ఎడతెరిపిలేకుండా ఏ మార్గం వైపు పిలిచారండీ?...ప్రవక్తల పితామహుడు ఇబ్రాహీమ్ (అలైహి) ఏ సిద్ధాంతంపై నిలబడేందుకు జీవితాంతం కష్టాలను ఎదుర్కొన్నారు?.......ఇస్మాయీల్, ఇస్‌హాఖ్ ప్రవక్తలు తమ ప్రజలకు ఏం సందేశం ఇచ్చారు?...... ఇస్రాయీలు జాతివారు బహుదైవారాధన వైపు జారి పోకుండా వారిని ఏ సత్యధర్మంపై నిలిపివుంచటానికి మోషే ప్రవక్త రేయింబవళ్ళు వారిని కంటికి రెప్పలా కాపాడుకొని వున్నారు?....

........దైవప్రవక్త యేసుది కూడా అదే మార్గం, అదే సిద్ధాంతం, అదే సందేశం, అదే సత్యధర్మం.

https://teluguislam.net

## అదే 'తౌహీద్' ప్రబోధనం

ఇతర దైవప్రవక్తల మాదిరిగా ఈసా ప్రవక్త కూడా ప్రజలకు ఏకదైవారాధన (తౌహీద్)ను బోధించారు, బహుదైవారాధన (షిర్క్)ను ఖండించారు.

**"అల్లాహ్ (అంటే) మర్యమ్ కుమారుడగు మసీహ్‌యే" అని చెప్పినవారు నిస్సందేహంగా అవిశ్వాసానికి పాల్పడినట్లే. యదార్థానికి మసీహ్ స్వయంగా వారితో ఇలా పలికాడు: "ఓ ఇస్రాయీలు వంశస్థులారా! నాకూ, మీకూ ప్రభువైన అల్లాహ్‌ను మాత్రమే పూజించండి." ఎవడు అల్లాహ్‌కు సహవర్తులుగా ఇతరులను కల్పించాడో అలాంటి వానికోసం అల్లాహ్ స్వర్గాన్ని నిషేధించాడని తెలుసుకోండి. అతని నివాసం నరకాగ్ని. దుర్మార్గులకు (బహుదైవారాధకులకు, పాపాత్ములకు ఆరోజు) సహాయపడే వాడెవడూ ఉండడు.** ***(ఖుర్ఆన్ 5 : 72)***

యేసును అల్లాహ్‌గా తలపోస్తున్న క్రైస్తవ వర్గం వారి అతి వాదం ఇక్కడ ఖండించబడింది.

మర్యమ్ కుమారుడగు మసీహ్ (యేసు) పాలు తాగుతున్న పసితనంలోనే మాట్లాడటం మొదలుపెట్టి, అన్నిటికన్నా ముందు తాను



'అల్లాహ్ దాసుణ్ణి' అని ప్రకటించారు. (సాధారణంగా రెండేళ్లకన్నా తక్కువ వయసులో ఉన్న పసిపిల్లలు మాట్లాడలేరు). ఆయన (యేసు) ఇలా అన్నారు: **"నేను అల్లాహ్ దాసుడను, ఆయన ప్రవక్తను. ఆయన నాకు గ్రంథాన్ని కూడా ప్రసాదించాడు"** (మర్యమ్ -30). అంటే తాను అల్లాహ్ దాసుణ్ణి అని ఆయన గట్టిగా చెప్పారు. పెద్ద వారయిన తర్వాత కూడా ఆయన తన జాతి వారికి ఈ సందేశమే యిచ్చారు. యేసు ప్రవక్త ఇంకా ఇలా అన్నారు:

**"నిశ్చయంగా అల్లాహ్ నాకూ ప్రభువే, మీకూ ప్రభువే. కాబట్టి మీరంతా ఆయన దాస్యమే చేయండి. ఇదే రుజు మార్గం".**

***(ఆలి ఇమ్రాన్ 3 : 51)***

తల్లి ఒడిలో ఉన్నప్పుడు ఆయన చెప్పింది కూడా యిదే (చూడండి: మర్యమ్ సూరా 36వ వాక్యం). ప్రళయదినానికి ముందు ఆయన మళ్ళీ దివి నుంచి భువికి దిగివస్తారని ముహమ్మద్ ప్రవక్త (స) తెలిపారు (దీనికి సంబంధించిన వివరాలు 92-96 పేజీలలోని ప్రత్యేక విభాగంలో చూడండి). అప్పుడు కూడా యేసు ప్రవక్త ప్రపంచ మానవులను అల్లాహ్ ఏకత్వం (తౌహీద్) వైపు, అల్లాహ్ ఆరాధన వైపుకే పిలుస్తారు గాని తనను పూజించమని చెప్పరు.

https://teluguislam.net

యేసు పాలు త్రాగే వయసులోనే తాను అల్లాహ్ దాసుణ్ణి, అల్లాహ్ ప్రవక్తను అని చెప్పటమేగాక, పెద్దయిన తర్వాత కూడా ఇదే ప్రకటన చేశారు. దాంతో పాటు షిర్క్ (బహు దైవారాధన)ను ఖండించారు. షిర్క్ యొక్క భయంకరమైన పర్యవసానాన్ని కూడా ఆయన స్పష్టపరిచారు. షిర్క్ మూలంగా నరకంలోకి నెట్టివేయబడినవాణ్ణి బయటికి తీసేవాడెవడూ ఉండడని హెచ్చరించారు.



# 14

# యేసు చనిపోలేదు, చంపబడనూ లేదు

ఆకాశానికి లేపుకోబడ్డారంతే!

https://teluguislam.net

## ఈసా ప్రవక్త చనిపోలేదు, ఆకాశం పైకి లేపుకోబడ్డారంతే!

యూద మత పెద్దల వాదనలను తప్పుగా నిరూపిస్తూ, సత్యమేదో అసత్యమేదో తేటతెల్లం చేస్తుండటంతో యేసు ప్రవక్త (అలైహి) యూదులకు కంటగింపు అయ్యారు. ఆయన పట్ల వారు వైరం పెంచుకున్నారు. మోసాలకు, ద్రోహాలకు పాల్పడ్డారు. ఆయన్ను చంపేయాలని భావించారు. కాని అల్లాహ్ ఆయన్ను వదలిపెట్టలేదు. యూదులు ఆయనపై ఎత్తులు వేస్తే, అల్లాహ్ అందుకు పైఎత్తు వేశాడు.

ఆ సందర్భంలో యేసు (ఈసా) ప్రవక్తను ఉద్దేశించి అల్లాహ్ ఇలా అన్నాడు :

**ఓ ఈసా! నేను నిన్ను పూర్తిగా తీసుకుంటాను. నిన్ను నా వైపుకు లేపుకుంటాను. అవిశ్వాసుల బారినుంచి (నీవు నా కుమారుడ వని ఈ అవిశ్వాసులు పలికే అధర్మ పలుకుల నుంచి) నిన్ను పరిశుద్ధునిగా చేస్తాను. నిన్ను అనుసరించిన వారిని (నన్ను తప్ప మరెవరినీ ఆరాధించని ఏకదైవారాధకులను) ప్రళయ దినం వరకూ (ఏకదైవారాధనపై నమ్మకం లేని, మూసా, ఈసా, ముహమ్మద్ మొదలగు ప్రవక్తలను విశ్వసించని, తౌరాతు,**



**ఇంజీలు, ఖుర్ఆన్ లాంటి దైవగ్రంథాలను నమ్మని) అవిశ్వాసులపై పై చేయిగా ఉంచుతాను. ఆ తర్వాత మీరంతా మరలి రావలసింది నా వద్దకే. అప్పుడు నేనే మీ మధ్య ఉన్న పరస్పర విభేదాలపై తీర్పు చేస్తాను. (ఖుర్ఆన్ 3 : 55)**

అంటే – 'ఓ ఈసా! నేను నిన్ను యూదుల కుట్రనుంచి కాపాడి, నిన్ను పూర్తిగా నా వైపుకు–ఆకాశాలపైకి–ఎత్తుకుంటాను' అని అల్లాహ్ చెప్పదలిచాడు. జరిగింది కూడా అదేను.

యూదులు యేసు ప్రవక్తకు వ్యతిరేకంగా చేసే దుష్ప్రచారం నుంచి, ఆయనపై వేసే నీలాపనిందల కాలుష్య వాతావరణం నుంచి అల్లాహ్ ఆయన్ను కాపాడుతాడు అని దీని భావం. అల్లాహ్ తన అంతిమ ప్రవక్త ముహమ్మద్(సఅసం) ద్వారా ఈ వాగ్దానాన్ని నెరవేర్చాడు. యేసు ప్రవక్త నిర్దోషత్వాన్ని, నిర్మలత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పాడు.

ఈ "పైచేయి" ముహమ్మద్(స) అనుయాయులది (ముస్లిములది) అన్న సంగతి స్పష్టమవుతూనే ఉన్నది. ఎందుకంటే వారు యేసు ప్రవక్తతో సహా మిగతా ప్రవక్తలందరినీ విశ్వసిస్తారు. వారు చూపిన సరైన, ఏ మాత్రం మార్పులు చేర్పులకు లోనుగాని స్వచ్ఛమైన

https://teluguislam.net

ఇస్లాం ధర్మాన్ని అనుసరిస్తారు. ఆ విధంగా యేసు ప్రవక్తకు నిజమైన అనుయాయులు ముస్లింలే అవుతారు. అల్లాహ్ ఇంకా ఇలా అంటున్నాడు:

**మరి అవిశ్వాసులకైతే నేను ఇహలోకంలోనూ, పరలోకంలోనూ కఠిన శిక్ష విధిస్తాను. వారిని ఆదుకునే వారెవరూ ఉండరు.**

**అయితే (అల్లాహ్ ఒక్కడే దేవుడు అని) విశ్వసించి, సత్కార్యాలు చేసిన వారికి వారి పూర్తి పుణ్యఫలాన్ని అల్లాహ్ ఇస్తాడు. అల్లాహ్ దుర్మార్గులను (బహుదైవారాధకులను, పాపాత్ములను) ఎంత మాత్రం ఇష్టపడడు.** ***(ఖుర్ఆన్ 3 : 56-57)***



# 15

# శిలువ

**- అదో శతాబ్దాల భ్రమ**

https://teluguislam.net

## ఆయనకు శిలువ వేయబడలేదు

తమ పథకం ప్రకారం దైవప్రవక్త యేసు (ఈసా)ను చంపటం లోగానీ, శిలువపైకి ఎక్కించటంలోగానీ యూదులు సఫలురు కాలేకపోయారు.

ప్రవక్త యేసు ఆచూకి చెప్పినవారికి భారీ బహుమానం ఇస్తామని పాలకులు ప్రలోభపెట్టారు. ఈ ప్రలోభానికి ప్రవక్త యేసు శిష్యుల్లో ఒకడైన 'జూడా' లొంగిపోయాడు. అతని రూపురేఖలు యేసు ప్రవక్తను పోలివుండేవి.

రోమన్ సైనికులతో కలిసి ప్రవక్త యేసును వెతకటంలో అతనూ పాలుపంచుకున్నాడు. ఒకనాడు చీకటి పడుతున్న సమయంలో ప్రవక్త యేసు బస చేసే తోటను రోమన్ సైనికులు చుట్టుముట్టారు. యేసు కోసం వెతుకుతున్న సైనికులకు అక్కడ ఒక వ్యక్తి కనపడ్డాడు. అతని రూపురేఖలు యేసు ప్రవక్తను పోలివున్నాయి. వారు తక్షణం అతన్ని బంధించారు. ఆ వ్యక్తి మరెవరో కాదు, జూడాయే. యేసు ప్రవక్తకు ద్రోహం చేసిన ఫలితమిది. అప్పటికే యేసుప్రవక్తను అల్లాహ్ ఆకాశాల పైకి ఎత్తుకున్నాడు.

సైనికులు జూడాను ఈడ్చుకుని శిలువ వేసే ప్రదేశానికి తీసుకుపోయారు. చిత్రవధకు, పరాభవంతో కూడిన మరణానికి గురయ్యాడతను. కాగా ప్రవక్త యేసును అల్లాహ్ రక్షించాడు.



**"మర్యమ్ పుత్రుడగు, దైవప్రవక్త అగు ఈసాను మేము హత మార్చాము" అని అనటం వల్ల - (యూదులు శిక్షను చవి చూశారు). నిజానికి వారు ఆయన్ని చంపనూలేదు, శిలువ పైకి ఎక్కించనూ లేదు. నిజం ఏమిటంటే, వారి కొరకు ఆయన్ని పోలిన వ్యక్తి రూపొందించబడ్డాడు. (వారు అతణ్ణి చంపేశారు). ఈసా విషయంలో విభేదించిన వారు ఆయన వ్యవహారంలో సందేహానికి లోనయ్యారు. అంచనాలను అనుసరించటం తప్ప వారికి ఈ విషయమై ఖచ్చితంగా ఏమీ తెలియదు. అసలు వారు ఆయన్ని చంపలేదు. *(ఖుర్ఆన్ 4 : 157)***

దైవప్రవక్త యేసు (అలైహిస్సలాం) రూపురేఖలను పోలివున్న వ్యక్తిని చంపిన తరువాత, తాము యేసును తుదముట్టించామని యూదుల్లోని ఒక వర్గం గట్టిగా నమ్మసాగింది. కాని మరోవర్గం మాత్రం సందేహంలో పడింది. శిలువపైకి ఎక్కించబడిన వ్యక్తి యేసు కాడనీ, అతను మరో వ్యక్తి అనీ వారి అనుమానం. యేసు శిలువపైకి ఎక్కించబడ్డారన్న విషయాన్ని ఈ వర్గం త్రోసి పుచ్చసాగింది. యేసు ఆకాశం వైపుకు సాగిపోవటం కూడా వారు చూశారని కొంతమంది చెబుతారు. ఇక్కడ 'విభేదం' అంటే స్వయంగా క్రైస్తవ వర్గాల్లో

https://teluguislam.net

ఉన్న విభేదాలని మరికొంతమంది తలపోశారు. ఎందుకంటే, యేసు శారీరకంగానయితే శిలువపైకి ఎక్కారుగాని, దైవికంగా కాదు అని క్రైస్తవుల్లోని నస్తూరియా వర్గం అంటుంది. అయితే ఈ హత్య శారీరకంగానూ, దైవికంగానూ కూడా పరిపూర్తి అయిందని మల్కానియా వర్గం నమ్ముతోంది (ఫత్‌హుల్ ఖదీర్). మొత్తం మీద యూదులు, క్రైస్తవులు సైతం అనుమానానికి, సంశయానికి లోనై ఉన్నారు. కాని ఖుర్‌ఆన్ ఏమంటుందంటే.....

**అల్లాహ్ ఆయన్ని (ఈసా ప్రవక్తను) తన వైపునకు ఎత్తుకున్నాడు. అల్లాహ్ సర్వాధిక్యుడు, మహా వివేకి.**

***(ఖుర్‌ఆన్ 4 : 158)***



# 16

## ప్రళయానికి పూర్వం మళ్ళీ వస్తారు

అలా ఆకాశానికి ఎత్తుకోబడిన యేసు (అలైహి) ప్రళయ కాల సమీపంలో తిరిగి ఆకాశం నుంచి భూమి మీదకు దిగి వస్తారని ఇస్లాం ధర్మం చెబుతోంది. దీని గురించి అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (స) ఏం ప్రబోధించారో చూద్దాం.

https://teluguislam.net

## ప్రళయానికి పూర్వం....

ముహమ్మద్ (స) ప్రవచించారు: "నాకు, ఆయనకు (మర్యమ్ కుమారులు యేసుకు) మధ్య ఎలాంటి దైవప్రవక్త లేరు. ఆయన ఆకాశం నుండి దిగిరానున్నారు. కనుక మీరు ఆయన్ను చూసి నప్పుడు గుర్తుపట్టాలి. ఆయన మధ్య రకం ఎత్తు కలిగివుంటారు. తెలుపు, ఎరుపు రంగులు కలసిన దేహవర్ణం ఆయనది...."

(అబూదావూద్, ముస్నదె అహ్మద్ గ్రంథాలు)

## ఎక్కడా? ఎలా?.....

ఆయన డెమాస్కస్ తూర్పు భాగంలో ఉండే తెల్ల మినారు దగ్గర దిగుతారు. రెండు పచ్చ వస్త్రాలు ధరించి, ఇద్దరు దైవదూతల రెక్కల మీద చేతులు ఉంచి దిగుతారు. తల క్రిందికి వాల్చినప్పుడు ఆయన తల నుంచి నీటి చుక్కలు రాల్తున్నట్లు, తల పైకెత్తినప్పుడు ముత్యాల్లా జల బిందువులు జాలువారుతున్నట్లు కనిపిస్తుంది....

(ముస్లిం గ్రంథం)

## ఏ సమయం?

ఉషోదయం వేళ ముస్లింలు ఫజ్ర్ నమాజ్ కోసం బారులు తీరి నిల్చుంటారు. ఇఖామత్ (నమాజ్ ప్రారంభం కాబోతోందనే ప్రకటన) చెప్పటం కూడా అయిపోతుంది. ఇమామ్ నమాజ్ చేయటానికి సిద్ధమవుతాడు. సరిగ్గా ఆ సమయంలో మర్యమ్ కుమారులు యేసు ప్రవక్త (అలైహి) పైన వర్ణించబడిన విధంగా దిగుతారు.



(మిష్కాత్ గ్రంథం ఆధారంగా)

ఇమామ్ ఆయన్ని చూడగానే కాస్త వెనక్కి తగ్గి, "రండి నమాజ్ చేయించండి" అనంటాడు. దానికి ఆయన, "ఈ ఉమ్మత్ (ముహమ్మద్ అనుచర సమాజం) ప్రజలే స్వయంగా ఒకరిపైనొకరు ఇమాంలు (కనుక మీరే నమాజ్ చేయించండి)" అని జవాబిస్తారు. అప్పుడు ముస్లిం నాయకుడు (ఇమామ్) ముందుకు వచ్చి నమాజ్ చేయిస్తాడు.

(ముస్లిం)

## ఆ సమయంలో ఆయన ,నిర్వర్తించే కార్యాలు ఏమిటి?

(1) దజ్జాల్ ను సంహరిస్తారు. (2) భూమిపై కల్లోలాన్ని సృష్టిస్తూ ఉండే యాజూజ్, మాజూజ్‌లనే జాతుల పీడను వదిలిస్తారు.

---

★ **దజ్జాల్ ఎవరు?** దజ్జాల్ అంటే అత్యధికంగా ఉపద్రవాలు చెలరేపేవాడని భావం. ప్రళయానికి ముందు ఈ పేరుతో ఒకతను పుడ్తాడనీ, అతడు మానవులను భ్రష్టు పట్టించడానికి ప్రయత్నిస్తాడని ముహమ్మద్(స) చెప్పారు. దజ్జాల్ గురించి మరిన్ని వివరాలకు ప్రళయ సంకేతాలకు సంబంధించిన పుస్తకాలు చదవండి.

https://teluguislam.net

(3) యేసు (అలైహి) మళ్ళీ రావటంతో క్రైస్తవుల అపోహలు దూరమై వారికి నిజం ఏమిటో తెలిసిపోతుంది. (4) యేసు ప్రవక్త (అలైహి) శిలువను విరగ్గొడతారు. పందిని చంపుతారు (అంటే యేసు శిలువపై చనిపోయారన్న వారి విశ్వాసాన్ని, మూడు దేవుళ్ళ భావన అయిన త్రిత్వాన్ని అంతమొందిస్తారు. అంతేకాదు, వారి ఇతర అనేక మూఢ నమ్మకాలు, దురాచారాలతో పాటు, తమంతట తాము ధర్మ సమ్మతం చేసుకున్న పందిమాంసాన్ని సయితం నిషేధిస్తారన్న మాట.)

దుర్జనులు నాశనమయిపోగా మిగిలిన ముస్లింలతో భూమి నిండిపోతుంది. ప్రపంచంలోని వారందరి ధర్మం ఒకటే అయిపో తుంది. మానవులు అల్లాహ్‌ను తప్ప ఇతరులను ఆరాధించటం జరగదు. (ముస్నద్ అహ్మద్, ఇబ్నె మాజా గ్రంథాల ఆధారంగా)

పై విషయాలన్నిటినీ దివ్య ఖుర్‌ఆన్ ఒకే ఒక్క మాటలో తేల్చి చెప్పేసింది.

**"గ్రంథవహులలో (క్రైస్తవులలో) ఏ ఒక్కడూ ఈసాను ఆయన మరణానికి మునుపు విశ్వసించకుండా మిగలడు."**

**(ఖుర్‌ఆన్ 4 : 159)**



అంటే ఆయన మరోసారి ఈ భూమిపైకి వచ్చి, దజ్జాల్ అనే కల్లోల కారకుణ్ణి సంహరించి, సర్వత్రా ఇస్లాంను వ్యాపింపజేసిన తర్వాత భూమండలంపై ముస్లింలు తప్ప మరెవరూ ఉండరు. క్రైస్తవులు కూడా వాస్తవాలను అర్థం చేసుకుని సత్య ధర్మం అయిన ఇస్లాంను అవలంబిస్తారు.

ఆ విధంగా యేసు (అలైహి) ప్రపంచంలో ఏడు లేక నలభై ఏళ్ళు జీవించి ఆ తర్వాత సహజ మరణం ద్వారా అల్లాహ్ సన్నిధికి చేరుకుంటారు.

ఆకాశం నుంచి భూమి పైకి తిరిగి వచ్చినప్పుడు ఆయన అల్లాహ్ సందేశం (వహీ) పొందుతూ, ఆజ్ఞలను నిర్దేశించే అధికారం కలిగిన దైవప్రవక్తగా రారు. ఆయన కేవలం మర్యమ్ కుమారుడు యేసుగా, న్యాయశీలుడైన ఒక అధికారిగా మాత్రమే వస్తారు.

ఇవీ యేసు ప్రవక్త (అలైహి) గురించి ఖుర్‌ఆన్ ద్వారా, అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (స) ప్రియ పలుకుల (హదీసుల) ద్వారా మనకు బోధపడుతున్న వాస్తవాలు.

https://teluguislam.net

# 17

## యేసు ప్రవక్త బోధించని

# క్రైస్తవ వైరాగ్యం, సన్యాసత్వం

ధర్మంలో కొత్తపుంతలు తొక్కినంత మాత్రాన తన ప్రసన్నత ప్రాప్తించదని అల్లాహ్ స్పష్టంగా చెప్పేశాడు. ప్రజలు తొక్కే ఆ కొత్తపుంత ఎంత ఆకర్షణీయంగా, అందంగా ఉన్నాసరే అది దురాచారమే. అల్లాహ్ సూచించిన విధంగా ఆయనకు విధేయత చూపినపుడే ఆయన ప్రసన్నత ప్రాప్తిస్తుంది.



## రహ్బానియత్ (సన్యాసత్వం) అనుచరులు సృష్టించుకున్నదే, యేసు దాని గురించి చెప్పలేదు

సన్యాసత్వం (రహ్బానియత్) అంటే భవబంధాలను, ప్రాపంచిక జంఝాటాలను వదలిపెట్టి కొండల్లోకో, కోనల్లోకో పోయి ఆరాధన చేసుకోవటం అని భావం.

దైవప్రవక్త యేసు (అలైహిస్సలాం) తరువాత కొంతమంది రాజులు, రబ్బీలు (మత పండితులు) తౌరాతు, ఇన్జీలు గ్రంథాలలో మార్పులు చేర్పులు చేశారు. ప్రజల్లోని ఒక వర్గం వారు ఈ సవరణలను అంగీకరించలేకపోయారు. వారు తమ కాలం నాటి రాజులకు భయపడి పర్వత గుహలను, అడవులను ఆశ్రయించారు. క్రైస్తవుల్లో సన్యాసత్వానికి దారితీసిన ప్రధాన కారణం ఇదే.

కాని ఆ తర్వాతి తరాల వారు తమ పూర్వీకుల పోకడను గుడ్డిగా అనుసరించి, జనవాసాలకు దూరంగా కఠోర అభ్యాసాలు చేస్తూ బ్రతకటమే ధర్మనిష్ఠ అనుకున్నారు. తమను చర్చీలకు, ఆశ్రమాలకే పరిమితం చేసుకుని సంసార బంధనాలను త్రెంచుకున్నారు. అందుకే అల్లాహ్ దివ్యఖుర్ఆన్‌లో దీనిని 'వారంతట వారే

https://teluguislam.net

ఆవిష్కరించుకున్న పోకడ'గా పేర్కొన్నాడు. చరిత్ర పుటల్లోకి వెళితే, అల్లాహ్ దీని గురించి ఏమంటున్నాడో చూడండి...

**మరి వారి(నూహ్ మరియు ఇబ్రాహీమ్ ప్రవక్తల) వెనుకే మేము మా ప్రవక్తలను నిరంతరం పంపసాగాము. మర్యమ్ కుమారుడైన ఈసాను పంపాము. అతనికి ఇన్జీలు గ్రంథాన్ని ఇచ్చాము. అతని అనుచరుల హృదయాలలో మృదుత్వాన్ని, జాలిని సృజించాము. మరైతే సన్యాసత్వాన్ని (రహ్బానియత్‌ను) వారంతట వారే ఆవిష్కరించారు. మేము మాత్రం దానిని వారిపై విధించలేదు, దైవప్రీతిని తప్ప! మరి వారు దానికి తగురీతిలో కట్టుబడి ఉండలేకపోయారు. అయినప్పటికీ మేము వారిలో విశ్వసించిన వారికి వారి పుణ్యఫలాన్ని ప్రసాదించాము. వారిలో అధికులు మాత్రం అవిధేయులుగా తయారయ్యారు.**

***(ఖుర్‌ఆన్ 57 : 27)***

నిజానికి ఇది క్రైస్తవులు తొక్కిన కొత్తపుంతేగాని, యేసు దాని గురించి బోధించలేదు. అది అల్లాహ్ విధించిన ఆచారం కానేకాదు.

కేవలం తన ప్రసన్నతను చూరగొనే పనులు చేయమని మాత్రమే అల్లాహ్ వారిని ఆదేశించాడు. అయితే అల్లాహ్ ప్రసన్నతను



అన్వేషించే ప్రయత్నంలో వారు ఈ సరికొత్త పోకడను సృష్టించుకున్నారు. ధర్మంలో కొత్తపుంతలు తొక్కినంత మాత్రాన తన ప్రసన్నత ప్రాప్తించదని అల్లాహ్ స్పష్టంగా చెప్పేశాడు. ప్రజలు తొక్కే ఆ కొత్తపుంత ఎంత ఆకర్షణీయంగా, అందంగా ఉన్నాసరే అది దురాచారమే. అల్లాహ్ సూచించిన విధంగా ఆయనకు విధేయత చూపినపుడే ఆయన ప్రసన్నత ప్రాప్తిస్తుంది.

దైవప్రీతిని పొందే ఉద్దేశంతో క్రైస్తవులు సన్యాసత్వాన్ని (రహ్బానియత్‌ను) కనిపెట్టడమైతే చేశారు గాని, దానికి వారు కట్టుబడి ఉండలేకపోయారని అల్లాహ్ స్పష్టం చేశాడు.

ఇకపోతే కొత్తపుంతలకు పాల్పడకుండా దైవప్రవక్త యేసు (ఈసా) అందజేసిన ఇస్లాం ధర్మంపై స్థిరంగా ఉన్నవారికి అల్లాహ్ పుణ్యఫలం ప్రసాదించాడు.

https://teluguislam.net

# 18

# యూదుల, క్రైస్తవుల అనాలోచిత మాటలు, పనులు

"మీరు మీ పండితులను ప్రత్యక్షంగా పూజించకపోవచ్చు. కాని మీ పండితులు ధర్మసమ్మతం (హలాల్)గా ఖరారు చేసిన వస్తువులను మీరూ ధర్మసమ్మతంగా ఖరారు చేశారు. మీ పండితులు అధర్మం (హరామ్)గా నిర్ధారించిన విషయాలను మీరూ అధర్మంగా నిర్ధారించారు అవునా?! మీరు వారిని పూజించారనడానికి ఇదే తార్కాణం"



## యూదుల, క్రైస్తవుల అనాలోచిత మాటలు!

"ఉజైర్ (ఎజ్రా) అల్లాహ్ కుమారుడు" అని యూదులంటున్నారు. "మసీహ్ (మెస్సయ్య) అల్లాహ్ కుమారుడు" అని నసారా (క్రైస్తవులు) అంటున్నారు. ఇవి వారి నోటి మాటలు మాత్రమే. తమ పూర్వీకుల్లోని అవిశ్వాసులు చెప్పిన మాటలనే వీళ్ళు అనుకరిస్తున్నారు. అల్లాహ్ వారిని నాశనం చేయుగాక! (సత్యం నుండి) వారెలా తిరిగిపోతున్నారు!?

*(ఖుర్ఆన్ 9 : 30)*

## మతపండితులను, సన్యాసులను, ప్రభువులుగా చేసుకున్న అమాయకులు!

వారు (యూదులు, క్రైస్తవులు)అల్లాహ్‌ను వదలి తమ పండితుల (అహ్‌బార్)ను, సన్యాసుల (రుహ్‌బాన్)ను తమ ప్రభువులుగా చేసుకున్నారు - మర్యమ్ కుమారుడైన మసీహ్‌ను కూడా. నిజానికి వారికి, ఒక్కడైన అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించవలసిందిగా ఆజ్ఞాపించబడింది. ఆయన తప్ప మరో ఆరాధ్య

https://teluguislam.net

**దైవంలేడు. వారు నిర్ధారించుకుంటున్న భాగస్వామ్యాలకు (దైవత్వంలో అల్లాహ్‌తోపాటు ఇతరులు కూడా ఉన్నారనే వారి మాటలకు, చేతలకు) అల్లాహ్ అతీతుడు, పవిత్రుడు.**

***(ఖుర్ఆన్ 9 : 31)***

దైవప్రవక్త ముహమ్మద్(స)వారి ఒకానొక శిష్యులు అదీ బిన్ హాతిమ్ (రజి) సంఘటన ద్వారా పై విషయం మనకు ఇంకా స్పష్టంగా అర్థమవుతుంది. ఆయన ఇలా అన్నారు - దివ్య ఖుర్ఆన్‌లోని పై వాక్యాన్ని గమనించినప్పుడు, నేను దైవప్రవక్త (సఅసం)ను, "యూదులు, క్రైస్తవులు ఎన్నడూ తమ పండితులను పూజించలేదు కదా! మరలాంటప్పుడు వారు తమ పండితులను, సన్యాసులను ప్రభువులుగా చేసుకున్నారని ఖుర్ఆన్‌లో ఎందుకు అనబడింది?" అని అడిగాను. దానికి ముహమ్మద్ ప్రవక్త (సఅసం) సమాధాన మిస్తూ, "వారు తమ పండితులను ప్రత్యక్షంగా పూజించకపోవచ్చు. కాని తమ పండితులు ధర్మసమ్మతం (హలాల్)గా ఖరారు చేసిన వస్తువులను వీరూ ధర్మసమ్మతంగా ఖరారు చేశారు. తమ పండితులు అధర్మం (హరామ్)గా నిర్ధారించిన విషయాలను వీరూ అధర్మంగా నిర్ధారించారు అవునా?! వీళ్లు వారిని పూజించారనడానికి ఇదే తార్కాణం" అని వివరించారు (సహీహ్ తిర్మిజీ గ్రంథం - లిల్ అల్‌బానీ : 2471).



ధర్మాధర్మాలను నిర్ధారించే అధికారం కేవలం అల్లాహ్‌కు మాత్రమే ఉంది. ఈ అధికారం వేరొకరెవరికయినా ఉందని ఏ వ్యక్తయినా అంగీకరిస్తే అతడు వారి రుబూబియత్‌ను (తన జీవన విధానాన్ని నిర్ణయించే హక్కు వారికి ఉన్నట్లుగా) అంగీకరించినట్లవుతుంది, వారి దైవత్వాన్ని (ఉలూహియ్యత్‌ను) ఒప్పుకున్నట్లవుతుంది. స్థూలంగా చెప్పుకున్నట్లయితే అతను ఆ వ్యక్తికి దైవత్వపు స్థానం ఇస్తున్నాడన్నమాట. తమ పీష్వాలకు, మత గురువులకు హలాల్ - హరామ్‌లను నిర్ణయించే హోదాలు కట్టబెట్టేవారికి ఈ వాక్యంలో చాలా పెద్ద హెచ్చరిక ఉంది.

## ప్రళయం వరకూ ఆరిపోని అల్లాహ్ జ్యోతి ఇస్లాం ధర్మం

**వారు(అవిశ్వాసులు, యూదులు, క్రైస్తవులు) అల్లాహ్ జ్యోతిని (తాను తన అంతిమ ప్రవక్త ముహమ్మద్ (స) ద్వారా పంపిన ఇస్లాం ధర్మ జ్యోతిని) తమ నోటితో (ఊది) ఆర్పివేయాలని కోరుతున్నారు. అయితే అల్లాహ్,- అవిశ్వాసులకు ఎంతగా సహించరానిదైనా సరే - తన జ్యోతిని పరిపూర్ణం చేయకుండా వదలి పెట్టటానికి అంగీకరించడు.** ***(ఖుర్ఆన్ 9 : 32)***

https://teluguislam.net

అల్లాహ్ తన ప్రవక్త ముహమ్మద్ (సఅసం) ద్వారా మానవాళికి పంపిన మార్గదర్శకత్వాన్నీ, సత్యధర్మాన్ని తమ పిడివాదంతో, స్వయం కల్పిత విషయాలతో రూపుమాపాలని యూదులు, క్రైస్తవులు, బహుదైవారాధకులు భావిస్తున్నారు. వారి ఈ ప్రయత్నం ఎన్నటికీ విజయవంతం కాజాలదు. ఇది సూర్యకిరణాలను, చంద్రకాంతిని నోటితో ఊది ఆర్పివేయాలనుకోవటం వంటిదే. ఇది ఎలా అసంభవమో అల్లాహ్ తన అంతిమ ప్రవక్త ముహమ్మద్ (స)కు ఇచ్చి పంపిన సత్యధర్మాన్ని రూపుమాపటం కూడా అలాగే అసంభవం. అది మత ధర్మాలన్నింటిపై ఆధిపత్యం వహించి తీరుతుంది.



# 19

## మనుషులు కల్పించే కల్లబొల్లి మాటల నుంచి

# పరమ పవిత్రుడు అల్లాహ్

క్రైస్తవులు చాలా సులువుగా చెప్పేస్తారు, "యేసు దైవ కుమారుడు" అని. కాని అసలు నిజదేవుని స్థానమేమిటి? యేసు ప్రవక్త(అలైహి) ఆ నిజదేవుని గురించి ఏం చెప్పారు? ప్రవక్తలు, దైవదూతలు మొదలగువారి పట్ల మనుషుల విశ్వాసాలు ఎలా ఉండాలి? మొదలగు విషయాల గురించి ఈ విభాగంలో పేర్కొనబడిన దివ్య ఖుర్ఆన్ ఆయతులు తెలుపుతాయి.

https://teluguislam.net

## సంతాన అవసరం మానవ బలహీనత. ఆ బలహీనతకు అల్లాహ్ అతీతుడు

(క్రైస్తవులు, యూదులు, బహుదైవారాధకులు) అల్లాహ్‌కు సంతానం కలదని అంటున్నారు. (వారు కల్పించే ఇలాంటి మాటలకు) ఆయన అతీతుడు, పవిత్రుడు. పైగా భూమ్యాకాశాలలో వున్న సమస్తమూ ఆయనదే. అవన్నీ ఆయన (ఆజ్ఞల)కు తల ఒగ్గి ఉన్నాయి.

భూమ్యాకాశాలను ప్రప్రథమంగా సృష్టించినవాడు ఆయనే. ఆయన ఏ పనినైనా చేయ సంకల్పించుకున్నప్పుడు దాన్ని 'అయిపో' అని అంటే చాలు, అది అయిపోతుంది.

***(ఖుర్‌ఆన్ 2 : 116-117)***

భూమ్యాకాశాల్లో ఉన్న సకల సృష్టికోటికి సృష్టికర్త అల్లాహ్‌యే. నిఖిల జగతిలో ఉన్నవన్నీ ఆయన ఆజ్ఞలను శిరసావహిస్తున్నాయి. అంతేకాదు, ఎలాంటి నమూనా కూడా లేకుండా భూమ్యాకాశాలను పుట్టించినవాడు, సమపాళ్ళలో వాటిని తీర్చిదిద్దినవాడూ ఆయనే. తాను చేయదలచుకున్న ప్రతి పని కోసం ఆయన 'అయిపో' అంటే



చాలు, అది అయిపోతుంది. అంతటి అద్భుతం చేసే మహోన్నతునికి సంతానం అవసరం ఏముంది?

## యేసు ప్రబోధన కూడా ఏకదైవారాధనే

అల్లాహ్ ప్రసాదించిన స్పష్టమైన నిదర్శనాలను (మహిమలను) తీసుకుని వచ్చి ఈసా (యేసు - అలైహిస్సలాం) ఇలా అన్నారు: "నేను మీ దగ్గరకు వివేకాన్ని (ప్రవక్త పదవిని) తెచ్చాను. మీరు విభేదించుకుంటున్న కొన్ని విషయాల వాస్తవికతను విడమరచి చెప్పటానికే వచ్చాను. కనుక మీరు అల్లాహ్‌కు భయపడండి. నాకు విధేయత చూపండి.

"నిజానికి నా ప్రభువూ, మీ ప్రభువూ అల్లాహ్ మాత్రమే. కాబట్టి మీరంతా ఆయన్నే ఆరాధించండి. ఇదే రుజు మార్గం (ఏకదైవారాధనా మార్గం)." ***(ఖుర్‌ఆన్ 43 : 63,64)***

## దైవదూతలు అల్లాహ్ కుమార్తెలు కారు

'దైవదూతలు అల్లాహ్ కుమార్తెలు' అని చెప్పే బహుదైవారాధకుల మాటలను ఈ క్రింది వాక్యం ఖండిస్తోంది:

**కరుణామయునికి (అంటే అల్లాహ్‌కు) సంతానం ఉందని వారు (బహుదైవారాధకులు) చెబుతున్నారు. (ఇది నిజం కాదు).**

https://teluguislam.net

**ఆయన పవిత్రుడు (మానవులు కలిగి ఉండే జననం, మరణం, సంతానం, ఆకలి, నిద్ర మొదలగు లోపాలు ఆయనకు లేవు. ఆయన మహోన్నతుడు). పైగా వారంతా (అంటే దైవదూతలు, ఈసా ప్రవక్త, ఉజైర్ ప్రవక్త మొదలగు వారంతా) అల్లాహ్ దాసులు. ఆయనచే గౌరవించబడిన వారు.**

**ఏ విషయంలోనూ వారు అల్లాహ్ కంటే ముందు మాట్లాడరు. పైగా అల్లాహ్ ఆజ్ఞను వారు ఖచ్చితంగా పాటిస్తారు.**
***(ఖుర్‌ఆన్ 21 : 26,27)***

దైవదూతలు కుమార్తెలు కారనీ, వారు అల్లాహ్ సామీప్యం పొందిన దాసులనీ, అల్లాహ్ ఆజ్ఞాపాలనలో నిమగ్నులై ఉన్నవారని చెప్ప బడింది. అల్లాహ్‌కు కొడుకుల అవసరంగానీ, కూతుళ్ల అవసరం గానీ లేదు. ఎవరికయినా కొడుకుల, కూతుళ్ల అవసరం ఎప్పుడు ఏర్పడుతుంది? బాధ్యతా నిర్వహణలో అలసిపోయినప్పుడు, నీరసించినప్పుడు, వృద్ధాప్యం వచ్చినప్పుడు! అంతేకదా! ఆ సమయంలో సంతానం తమ తండ్రికి ఆసరాగా నిలబడుతుంది. అయితే వృద్ధాప్యం, బలహీనత, నీరసం వంటివి మానవ సహజ లక్షణాలు. ఇవి అల్లాహ్‌కు వర్తించవు. ఇలాంటి బలహీనతలన్నింటికీ అల్లాహ్ అతీతుడు, పవిత్రుడు. అందువల్ల ఆయనకు బిడ్డల అవసరంగానీ, చేయూతనిచ్చే వారి అక్కరగానీ లేదు. అందుకే



దివ్య ఖుర్‌ఆన్‌లో 'అల్లాహ్‌కు సంతానం లేదు' అనే మాట పదేపదే చెప్పబడింది.

**సిఫారసు వినటానికి అల్లాహ్ స్వయంగా ఇష్టపడిన వారి విషయంలో తప్ప వారు (అంటే దైవదూతలు, ఈసా ప్రవక్త, ఉజైర్ ప్రవక్త మొదలగు వారంతా) ఎవరి గురించి కూడా సిఫారసు చేయజాలరు. వారు స్వయంగా అల్లాహ్ రౌద్రానికి భయపడుతూ ఉంటారు.** ***(ఖుర్‌ఆన్ 21 : 28)***

**వారిలో ఎవరయినా, "అల్లాహ్‌తో పాటు నేనూ పూజ్యుడినే" అని అంటే మేమతన్ని నరకయాతనకు గురి చేస్తాము. మేము దుర్మార్గులకు ఇచ్చే ప్రతిఫలం ఇదే.** ***(ఖుర్‌ఆన్ 21 : 29)***

ఈ దైవదూతలలో కూడా ఏ ఒక్కరైనా తమను తాము ఆరాధ్య దైవంగా ప్రకటిస్తే అతన్ని కూడా నరకానికి ఆహుతి చేస్తామని అల్లాహ్ పై వాక్యంలో హెచ్చరించాడు. అది సర్వ లోకాల ప్రభువైన అల్లాహ్ స్థానం. దీన్ని అర్థం చేసుకోకుండా దైవప్రవక్తలకు, దైవ దూతలకు తమకు తాముగా స్థానాలను కట్టబెట్టటం అల్లాహ్ దృష్టిలో అస్సలు క్షమార్హం కాదు.

https://teluguislam.net

# 20

# నిజ ప్రభువు అల్లాహ్ మాత్రమే

మాట వరుసకు కూడా మనుషులెవరినీ "ప్రభువా!" అని సంబోధించరాదని ముహమ్మద్ ప్రవక్త (సఅసం) ప్రబోధించారు. *(సహీహ్ బుఖారీ గ్రంథం)*



## "ప్రభువు" అంటే అల్లాహ్ మాత్రమే, యేసు కాదు

**"అల్లాహ్ (అంటే) మర్యమ్ పుత్రుడైన మసీహ్‌యే" అని అన్నవారు నిస్సందేహంగా అవిశ్వాసానికి పాల్పడ్డారు. (ఓ ప్రవక్తా, ముహమ్మద్!) వారికి చెప్పు: "ఒకవేళ అల్లాహ్ మర్యమ్ పుత్రుడైన మసీహ్‌ని, అతని తల్లిని, భూమండలంలోని సమస్త జనులనూ నాశనం చేయదలిస్తే, ఆయన్ని అడ్డుకోగల శక్తి, అధికారం ఎవరికున్నాయి? భూమ్యాకాశాలలోనూ, వాటి మధ్యలోనూ ఉన్నవాటి సమస్త సార్వభౌమత్వానికి అధిపతి అల్లాహ్‌యే. ఆయన తాను కోరిన దాన్ని సృష్టిస్తాడు. అల్లాహ్ ప్రతిదీ చేయగల అధికారం కలవాడు." *(ఖుర్‌ఆన్ 5 : 17)***

పై ఆయతులో అల్లాహ్ తన సంపూర్ణ ఆధిపత్యాన్ని, అసాధారణమైన తన అధికారాన్ని గురించి ప్రస్తావించాడు. క్రైస్తవుల త్రిత్వ విశ్వాసాన్ని, మెస్సయ్య దేవుడు అన్నవారి మూఢ నమ్మకాన్ని ఖండించటం దీని అసలు ఉద్దేశ్యం. పూర్వం క్రైస్తవుల్లో ఒక వర్గం 'యాకూబియ్యా' మాత్రమే యేసును దేవునిగా భావించేది. కాని ప్రస్తుతం క్రైస్తవుల్లో దాదాపు అన్ని వర్గాలవారూ, ఏదో ఒక విధంగా ప్రవక్త

https://teluguislam.net

యేసును దైవంగా భావించి కొలుస్తున్నారు. ప్రస్తుతం క్రైస్తవ ప్రపంచంలో "మూడు దైవాల భావన" వేళ్లూనుకొని ఉంది. అయితే ఏ ప్రవక్తనయినా దైవంగాగానీ, దైవాంశసంభూతునిగా గానీ ఖరారు చేసి, ఆ విధంగా కొలవటం పచ్చి కుఫ్ర్ (దైవ తిరస్కారం) అనీ ఈ సందర్భంగా ఖుర్‌ఆన్ తేటతెల్లం చేస్తోంది. క్రైస్తవులు యేసును దైవంగా ఖరారు చేసి ఈ రకమయిన అవిశ్వాసానికి ఒడిగట్టారు. అలాగే మరే వర్గంవారైనా ఏ ప్రవక్తనయినాసరే ప్రవక్త స్థానం నుంచి, మానవత్వ స్థాయి నుంచి తొలగించి అమాంతం దైవత్వపు పీఠంపై కూర్చోబెడితే వారు కూడా అవిశ్వాసుల సరసనే నిలబడతారు.



# 21

# యేసు ప్రవక్త స్వయంగా ప్రకటిస్తారు

కాస్త మనసు పెట్టి ఆలోచిస్తే, ఇక్కడ పేర్కొనబడిన దివ్య ఖుర్‌ఆన్ వాక్యాలు క్రైస్తవ జగత్తుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తాయి సుమా!

https://teluguislam.net

## తనను పూజించినవారితో తనకు సంబంధం లేదని యేసు ప్రవక్త రేపు ప్రళయదినాన ప్రకటిస్తారు

**ప్రళయ దినాన అల్లాహ్ నిలదీసి అడుగుతాడు, "మర్యమ్ పుత్రుడవైన ఓ ఈసా! అల్లాహ్‌ను వదలి నన్నూ, నా తల్లిని ఆరాధ్య దైవాలుగా చేసుకోండి అని, నీవు ప్రజలకు చెప్పావా?" అని. అప్పుడు ఈసా ఇలా విన్నవించుకుంటారు: "(ఓ అల్లాహ్!) నేను నిన్ను పరమ పవిత్రునిగా (అంటే, మానవులు కలిగి ఉండే జననం, మరణం, సంతానం, ఆకలి, నిద్ర మొద లగు లోపాలు నీకు లేవని, నీవు మహోన్నతుడవని) నమ్ము తున్నాను. ఏ మాటను అనే హక్కు నాకు లేదో అలాంటి మాటను అనటం నాకేమాత్రం తగదు. ఒకవేళ నేను గనక అలాంటిదేదైనా అని ఉంటే అది నీకు తెలిసి ఉండేది. నా మనసులో ఏముందో కూడా నీకు తెలుసు. కాని నీలో ఏముందో నాకు తెలీదు. నిశ్చయంగా నీవు సమస్త గుప్త విషయాలను ఎరిగినవాడవు.** ***(ఖుర్‌ఆన్ 5 : 116)***

ఈ ప్రశ్న తీర్పుదినాన వేయబడుతుంది. అల్లాహ్‌ను వదలి ఇతరత్రా వస్తువులను, మనుషులను ఆరాధ్య దైవాలుగా చేసుకున్న వారికి



ఇది హెచ్చరిక లాంటిది. మీరు ఎవరిని ఆరాధ్యదైవాలుగా, అక్కరలు తీర్చేవారుగా తలపోశారో వారు కూడా అల్లాహ్ దర్బారులో నిలదీయబడతారు. రెండో విషయం ఏమంటే, క్రైస్తవులు యేసుతో పాటు ఆయన తల్లి అయిన మర్యమ్‌ను కూడా దైవంగా చేసు కున్నారు. మూడో ముఖ్య విషయం: అల్లాహ్‌యేతర ఆరాధ్యదేవుళ్లు (మిన్‌దూనిల్లాహ్) అంటే ముష్రిక్కులు పూజించే రాళ్లు రప్పలు, చెట్టుపుట్టలు మాత్రమే కాదు. ప్రజలు ఏదో ఒక ఉద్దేశంతో, భక్తితో ఆరాధించే పుణ్యపురుషులు, సజ్జనులు, మహనీయులు కూడా 'అల్లాహ్‌యేతర ఆరాధ్య దేవుళ్ళ' కోవలోకి వస్తారు. ఉదాహరణకు: ఈసా (యేసు), మర్యమ్ (అలైహిస్సలాం).

తనవద్ద అగోచర జ్ఞానం లేదని దైవప్రవక్త యేసు (అలైహి స్సలాం) అల్లాహ్ సమక్షంలో ఎంత స్పష్టంగా ప్రకటిస్తున్నారో చూడండి!

**'నా ప్రభువూ, మీ ప్రభువూ అయిన అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించండి' అని నీవు చెప్పమని ఆజ్ఞాపించిన విషయం తప్ప మరో మాటను నేను వారికి చెప్పలేదు. నేను వారి మధ్య ఉన్నంత కాలం వారిపై సాక్షిగా ఉన్నాను. నీవు నన్ను పైకి లేపుకున్న (ప్రపంచం నుండి నీవు నన్ను రప్పించుకున్న) తరు వాత నువ్వే వారిని కనిపెట్టుకుని ఉన్నావు. వాస్తవానికి అన్ని**

https://teluguislam.net

**విషయాలను కనిపెట్టుకుని ఉండేవాడవు నువ్వే.**

***(ఖుర్‌ఆన్ 5 : 117)***

యేసు (అలైహిస్సలాం) ఉయ్యాలలో ఉన్న పసితనంలోనూ, యుక్త వయస్సు వచ్చిన తరువాత కూడా ప్రజలను ఏకదైవారాధన (తౌహీద్) వైపుకు పిలిచారన్నది గమనార్హ విషయం.

ప్రవక్తలకు ఏ విషయాలు తెలిసినా, అవి కేవలం అల్లాహ్ ప్రసాదితం అయి ఉంటాయి. అంతకుమించి వారివద్ద గుప్త విషయాల జ్ఞానం ఉండదు. ఒకరి మార్గదర్శకం లేకుండా ఆది నుంచి అంతం వరకూ సమస్త విషయాల జ్ఞానం కలవాడే 'రహస్య విషయాల జ్ఞాని' అనబడ తాడు. ఈ రకమయిన జ్ఞానం అల్లాహ్‌కు తప్ప వేరెవరికీ లేదు. అందుచేత అల్లాహ్ మాత్రమే అగోచర విషయాల జ్ఞాని. ఈ గుణం వేరొకరిలో లేదు.

**కాస్త మనసుపెట్టి ఆలోచిస్తే, ఇక్కడ పేర్కొనబడిన దివ్యఖుర్‌ఆన్ వాక్యాలు క్రైస్తవ జగత్తుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తాయి సుమా!**

యేసు ప్రవక్త ప్రళయదినాన అల్లాహ్‌ను ఇంకా ఇలా విన్న వించుకుంటారు:



**(ఓ అల్లాహ్!) ఒకవేళ నీవు వారిని శిక్షించినట్లయితే వారు నీ దాసులు. నీవు గనక వారిని క్షమించినట్లయితే నిశ్చయంగా నీవు సర్వాధిక్యుడవు, వివేచనాపరుడవు."**

***(ఖుర్‌ఆన్ 5 : 118)***

అల్లాహ్! వీళ్ల వ్యవహారం పూర్తిగా నీ అధీనంలో ఉంది. నీవు ఎలా వ్యవహరించినా అది నీ యిష్టం. నిన్ను నిలదీసి అడిగే వారెవరూ లేరు అన్నది యేసు (అలైహిస్సలాం) పలుకుల ఆంతర్యం.

దివ్య ఖుర్‌ఆన్‌లోనే మరోచోట ఇలా చెప్పబడింది:

**"అల్లాహ్ తాను చేసే పనులకు ఎవరి ముందూ జవాబుదారు కాడు. కాని అందరూ (ఆయన ముందు) జవాబు దారులే."**

***(అల్ అంబియా 21 : 23)***

ఈ ఆయతులో అల్లాహ్ సమక్షంలో దాసుని అశక్తత, నిస్సహాయ స్థితి వ్యక్తపరచటంతో పాటు, అల్లాహ్ ఔన్నత్యం, శక్తి, తిరుగులేని అధికారం, సార్వభౌమత్వం కూడా వివరించబడ్డాయి. ఈ రెండు విషయాల ఆధారంగా మన్నింపు కూడా అర్థించబడింది. సుబ్‌హా నల్లాహ్! ఎంత విచిత్రమైన, నిగూఢమైన వచనమిది!!

https://teluguislam.net

# 22

# క్రైస్తవులకు అల్లాహ్ హితబోధ

యేసు కరుణామయులైతే ఆయన్ను సృష్టించిన అల్లాహ్ ఇంకెంత కరుణామయుడై ఉండాలి? అందుకే తన దాసులు తన ధర్మాన్ని ఉల్లంఘించి వ్యవహరిస్తున్నా కూడా అల్లాహ్ వారిని ఎంత ప్రేమగా పలకరిస్తున్నాడో, మరెంత కరుణారసంతో వారికి సత్యం బోధపరుస్తున్నాడో చూడండి?!



## సత్యాన్ని తిరస్కరించకండి

ప్రజలారా (ఓ యూదులారా, క్రైస్తవులారా!) మీ వద్దకు మీ ప్రభువు తరపు నుంచి (ముహమ్మద్) ప్రవక్త సత్యం తీసుకు వచ్చాడు. కాబట్టి మీరు విశ్వసించండి. అది మీకే మేలు. ఒకవేళ మీరు గనక తిరస్కరిస్తే ఆకాశాలలో, భూమిలో ఉన్న దంతా అల్లాహ్‌దే (అని తెలుసుకోండి). అల్లాహ్ అన్నీ తెలిసిన వాడు, వివేకవంతుడూను. *(ఖుర్ఆన్ 4 : 170)*

దాసుల తిరస్కార వైఖరి వల్ల అల్లాహ్‌కు కలిగే నష్టం ఏమీ లేదు.

“ఒకవేళ మీరూ, భూమండలంపై నివసించేవారంతా కలసి అవిశ్వాస మార్గాన్ని ఎన్నుకున్నా (అల్లాహ్‌కు కలిగే నష్టం ఏమీలేదు) అల్లాహ్ ఏ అక్కరా లేనివాడు, స్తుతించబడిన వాడు.” *(ఖుర్ఆన్ 14 : 8)*

అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడని ఒకానొక సందర్భంలో దైవప్రవక్త ముహమ్మద్ (స) తెలియజేశారు: “ఓ నా దాసులారా! మీలోని తొలి-తుది మానవులు, జిన్నులు (కంటికి కనిపించని మానవుల్లా గానే మరో రకం ప్రాణులు) అందరూ కలసి మీలో అందరి కన్నా గొప్ప సదాచార సంపన్నుని హృదయం వలే అయిపోయినప్పటికీ దానివల్ల నా రాజ్యాధికారంలో ఎలాంటి పెరుగుదల ఉండదు.

https://teluguislam.net

ఒకవేళ మీలోని తొలి–తుది మానవులు, జిన్నాతులంతా కలసి మీ లోని పరమ అవిధేయుని హృదయం వలె అయిపోయినప్పటికీ నా రాజ్యాధికారంలో ఏపాటి తరుగుదలా రాదు. ఓ నా దాసులారా! ఒకవేళ మీరంతా కలసి ఒక మైదానంలో గుమిగూడి నన్ను అభ్యర్థించుకున్నా, మీ అభ్యర్థనల కనుగుణంగా నేను ఒక్కొక్కనికి ఇస్తూ పోయినా నా ఖజానాలో – ఒక సూదిని సముద్రంలో ముంచి బయటికి తీయటం వల్ల సముద్రంలో వచ్చే లోటు ఎంత ఉంటుందో అంతకు మించిన లోటు (నా ఖజానాలో) ఏర్పడదు"

(సహీహ్ ముస్లిం – కితాబుల్ బి(ర్).

## మనిషిని దేవుడిగా ప్రచారం చేయకండి

**ఓ గ్రంథవహులారా (క్రైస్తవులారా)!మీరు మీ ధర్మం విషయంలో హద్దులు మీరకండి. సత్యం తప్ప మరోమాట అల్లాహ్‌కు ఆపాదించకండి. మర్యమ్ కుమారుడైన ఈసా మసీహ్ కేవలం దైవప్రవక్త మరియు ('అయిపో' అన్న) అల్లాహ్ వాక్కు (ద్వారా పుట్టించబడినవారు) మాత్రమే. దాన్ని అల్లాహ్ మర్యమ్ వైపు ప్రయోగించాడు. ఇంకా యేసు (ఈసా) అల్లాహ్ దగ్గరి నుంచి వచ్చిన ఆత్మ మాత్రమే. కాబట్టి మీరు అల్లాహ్‌నూ, ఆయన పంపిన ప్రవక్తలందరినీ విశ్వసించండి. దేవుడు 'ముగ్గురు'**



**అని అనకండి. ఈ (త్రిత్వం) వాదనను మానండి. ఇందులోనే మీకు మేలుంది. ఆరాధ్యుడగు అల్లాహ్ ఒక్కడు మాత్రమే. ఆయనకు కుమారుడున్నాడనే విషయానికి ఆయన అతీతుడు, పరిశుద్ధుడు. ఆకాశాలలోనూ, భూమిలోనూ ఉన్నదంతా ఆయనకు చెందినదే. కార్యనిర్వాహకారిగా అల్లాహ్ ఒక్కడే చాలు.** ***(ఖుర్ఆన్ 4 : 171)***

క్రైస్తవులు యేసు ప్రవక్త విషయంలోనూ, ఆయన తల్లిగారైన మర్యమ్ విషయంలోనూ మితిమీరిపోయారు. వారిని 'మానవత్వ' స్థానం నుండి లేపి 'అల్లాహ్' స్థానంలో ప్రతిష్ఠించారు. అల్లాహ్‌ను పూజించినట్లుగానే వారిద్దరినీ పూజించసాగారు. అంతేకాదు, యేసును భక్తితో ఆరాధించి, అనుసరించే మతాధికారులను సయితం క్రైస్తవులు దైవాంశసంభూతులుగా తలపోయసాగారు. ధర్మాధర్మాలను నిర్ణయించే (ఏది హలాల్, మరేది హరామ్ అనే దానిని ఖరారుచేసే) అధికారం ఆ మతాధికారులకు కట్టబెట్టి మరో 'అతి'కి పాల్పడ్డారు. ఉదాహరణకు తౌబా సూరాలో చెప్పబడినట్లు– **"వారు అల్లాహ్‌ను వదలి తమ పండితులను, సన్యాసులను ప్రభువులుగా చేసుకున్నారు."** (31వ ఆయతు).

దైవప్రవక్త ముహమ్మద్ (స)వారి ఒక ప్రవచనం ప్రకారం ప్రభువుగా

https://teluguislam.net

చేసుకోవటమంటే భావం - మతపండితులు హలాల్ అని చెప్పిన దాన్ని హలాల్‌గానూ, హరామ్ అని చెప్పినదాన్ని హరామ్‌గానూ నమ్మారు. మరి వాస్తవానికి ఈ అధికారం అల్లాహ్‌కు మాత్రమే ఉంది. అయితే యూదులు, క్రైస్తవులు ఈ హక్కును కూడా తమ మతాధిపతులకు కట్టబెట్టారు. అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఈ అతివాదాన్ని ఉదాహరిస్తూ తన విషయంలో అలాంటి 'అతి'కి పోరాదని తన అనుచర సమాజానికి హెచ్చరించారు. ఆయన (స) ఇలా అన్నారు: "క్రైస్తవులు మర్యమ్ పుత్రుడగు యేసు (అలైహిస్సలాం) విషయంలో అతివాదానికి పాల్పడినట్లుగా మీరు నా విషయంలో మితిమీరిపోకండి. నేను అల్లాహ్ దాసుడను మాత్రమే. కాబట్టి మీరు నన్ను అల్లాహ్ దాసుడనీ, అల్లాహ్‌ప్రవక్త అని మాత్రమే అనండి" (సహీహ్ బుఖారీ : కితాబుల్ అంబియా; ముస్నదె అహ్మద్-సంపుటి :1 - పేజీ : 23, 153).

**'కలిమతుల్లాహ్'** (అల్లాహ్ వాక్కు) అంటే భావం - 'అయిపో' అన్న అల్లాహ్ ఆదేశంతో యేసు (అలైహిస్సలాం) తండ్రి లేకుండానే పుట్టారు. ఈ వాక్కు దైవదూత జిబ్రయీల్ ద్వారా మర్యమ్ వరకు చేరింది. అల్లాహ్ ఆత్మ (రూహుల్లాహ్) అంటే భావం అల్లాహ్ ఆజ్ఞ మేరకు జిబ్రయీల్ దూత మర్యమ్‌పై ఊదటం. ఈ విధంగా



దైవప్రవక్త యేసు (అలైహిస్సలాం) దైవదూత ద్వారా మర్యమ్ వైపు వదలబడిన అల్లాహ్‌వాక్కు అయ్యారు. అలాగే ఆయన జిబ్రయీల్ ద్వారా అల్లాహ్ మర్యమ్ వద్దకు పంపిన ఆత్మ కూడా అయ్యారు (తఫ్సీర్ ఇబ్నె కసీర్).

క్రైస్తవుల్లో అనేక వర్గాలున్నాయి. వారిలో కొందరు యేసును అల్లాహ్‌గా, మరికొందరు అల్లాహ్ భాగస్వామిగా, ఇంకొందరు అల్లాహ్ కుమారునిగా నమ్ముతారు. యేసును అల్లాహ్‌గా విశ్వసించేవారే మళ్ళీ 'అల్లాహ్ ముగ్గురు' అనీ, అందులో యేసు ఆ ముగ్గురిలో ఒకరు (సాలిసు సలాసహ్) అని తలపోస్తారు. కాగా; 'దేవుళ్ళు ముగ్గురు' అని అనటం మానెయ్యండి - వాస్తవానికి దేవుడు ఒక్కడే అని అల్లాహ్ ఈ వాక్యంలో స్పష్టం చేశాడు.

## త్రిత్వం X ఏకత్వం

**"అల్లాహ్ ముగ్గురిలో మూడవవాడు" అని అన్నవారు కూడా ముమ్మాటికీ తిరస్కారానికి (కుఫ్రుకు) పాల్పడినట్లే. వాస్తవానికి ఒక్కడైన అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యదైవం లేనేలేడు. ఒకవేళ వారు (నామమాత్రపు క్రైస్తవులు) గనక తమ ఈ మాటలను మానుకోకపోతే, వారిలో తిరస్కార వైఖరిపై ఉండే వారికి బాధాకరమైన శిక్ష తప్పకుండా అంటుకుంటుంది.**

***(ఖుర్‌ఆన్ 5 : 73)***

https://teluguislam.net

క్రైస్తవుల్లోని ఇంకొక వర్గం వారి గురించి ఇక్కడ ప్రస్తావించటం జరిగింది. వారు "త్రిత్వం" పై విశ్వాసం కలిగి ఉండేవారు. త్రిత్వా నికి వారు యిచ్చిన నిర్వచనంపై స్వయంగా వారిలోనే విభేదా లున్నాయి. మొత్తానికి వీరు అల్లాహ్‌తోపాటు మరో యిద్దరిని-అంటే యేసు (అలైహిస్సలాం)ను, ఆయన తల్లి మర్యమ్ (అలైహ స్సలాం)ను కూడా దైవాలుగా కొలిచారు. కాని అలా చేయమని యేసు (అలైహిస్సలాం) ఎన్నడూ చెప్పలేదు. ఆ విషయమే ఖుర్‌ఆన్ ఈ విధంగా వివరించింది. తీర్పుదినాన సర్వలోక ప్రభువైన అల్లాహ్ యేసును ఉద్దేశించి ఇలా అడుగుతాడు:

**"మర్యమ్ కుమారుడవైన ఓ ఈసా! అల్లాహ్‌ను వదలి నన్నూ, నా తల్లిని దైవాలుగా చేసుకోండి అని నువ్వు జనులతో చెప్పావా?"** ***(ఖుర్‌ఆన్ 5 : 116)***

ప్రశ్నించే ఈ తీరును బట్టి బోధపడేదేమిటంటే క్రైస్తవులు యేసును, ఆయన తల్లిని కూడా దైవాలుగా తలపోశారు. వారి దృష్టిలో అల్లాహ్ మూడవవాడు. మరి యేసును దేవుడుగా నమ్మిన వారు అవిశ్వాసానికి పాల్పడినట్లే, ముగ్గురిలో మూడవవాడు అల్లాహ్ అనే 'త్రిత్వం' భావనను కలిగి ఉన్నవారు కూడా అవిశ్వాసానికి ఒడిగట్లేనని ఖుర్‌ఆన్ ప్రకటిస్తోంది.



## ప్రవక్తల్లాంటి ఒక ప్రవక్త

**మర్యమ్ కుమారుడైన మసీహ్ (యేసు) ఒక ప్రవక్త తప్ప మరేమీ కాడు. ఆయనకు మునుపు కూడా ఎంతోమంది ప్రవక్తలు గతించారు. ఆయన తల్లి సద్వర్తనురాలు (అల్లాహ్‌ను, అల్లాహ్ ప్రవక్తలను, అల్లాహ్ గ్రంథాలను విశ్వసించిన నికార్సయిన మహిళ). ఆ తల్లీ కుమారులు ఇద్దరూ (ఇతర సామాన్య మానవుల్లాగా) అన్నం తినేవారే.**

**చూడండి, మేము వారి (క్రైస్తవుల) ముందు ఏ విధంగా నిదర్శనాలను విశదీకరిస్తున్నామో! అయినా వారు ఎలా తిరిగిపోతు న్నారో చూడండి!** ***(ఖుర్‌ఆన్ 5 : 75)***

అరబీలో మర్యమ్ నుద్దేశించి **'సిద్దీఖతున్'** అని అనటం జరిగింది. సిద్దీఖతున్ అంటే విశ్వాసురాలు, భక్తురాలు అన్న అర్థాలు వస్తాయి. ఆమెగారు సయితం యేసును దైవప్రవక్తగా విశ్వ సించటమే గాక, ఆయన ఇచ్చే సందేశాన్ని సత్యమని ధృవీకరించారు.

అన్నపానీయాలు మానవ అవసరాలు. అల్లాహ్‌కు ఇలాంటి అవసరాలు అసలు ఉండవు. యేసుగానీ, మర్యమ్‌గానీ దేవుళ్ళు

https://teluguislam.net

కారనడానికి, వారు కూడా మనలాంటి మానవులు మాత్రమేనని చెప్పటానికి ఇది ప్రబల నిదర్శనం.

## అల్లాహ్‌కు దాసులు కావటం అవమానకరం కానే కాదు

**మసీహ్ (యేసు)గానీ, అల్లాహ్ సామీప్యం పొందిన దూతలు గానీ తాము అల్లాహ్ దాసులు కావటాన్ని అగౌరవంగా, అవమానకరంగా ఎంత మాత్రం భావించరు. అల్లాహ్ దాస్యం చేయటాన్ని అవమానకరంగా, అగౌరవంగా భావించి, గర్వాతిశయంతో విర్రవీగే వారినందరినీ అల్లాహ్ తన వద్దకు ప్రోగుచేస్తాడు.** ***(ఖుర్ఆన్ 4 : 172)***

యేసు (ఈసా) ప్రవక్తను చేసినట్టు వారు కొంతమంది అల్లాహ్ దూతలను కూడా దైవత్వంలో అల్లాహ్‌కు భాగస్వాములుగా నిలబెట్టారు. కాని వారంతా కేవలం తన దాసులేనని అల్లాహ్ ఈ ఆయతులో తేటతెల్లం చేశాడు. తాము అల్లాహ్ దాసులమని చెప్పుకోవటానికి వారెన్నడూ సిగ్గుపడరు. మరలాంటప్పుడు మీరు వారిని దైవాలుగా, దైవత్వంలో అల్లాహ్‌కు భాగస్వాములుగా, దైవాంశ సంభూతులుగా ఎలా ఖరారు చేసుకుంటున్నారు?



**ఎవరు (అల్లాహ్ ఒక్కడే ఆరాధ్య దేవుడని) విశ్వసించి, సత్కార్యాలు ఆచరించారో, వారికి అల్లాహ్ వారి పూర్తి పుణ్య ఫలాన్ని ఇవ్వటమేగాక, తన అనుగ్రహంతో వారికి మరింతగా ప్రసాదిస్తాడు. కాగా; (అల్లాహ్ దాస్యాన్ని) చిన్నతనంగా తలపోసి తలబిరుసులుగా ప్రవర్తించినవారికి ఆయన బాధాకరమైన శిక్షను విధిస్తాడు. అల్లాహ్ తప్ప తమను ఆదుకునే రక్షకుణ్ణిగానీ, సహాయకుణ్ణి గానీ వారు పొందలేరు.** ***(ఖుర్ఆన్ 4 : 173)***

ఈ విషయాన్నే అల్లాహ్ వేరొక ఆయతులో ఈ విధంగా సెలవిచ్చాడు:

**"నిశ్చయంగా ఎవరయితే నా ఆరాధన పట్ల విముఖత చూపి గర్విష్టులయ్యారో, వారు పరాభవం పాలై నరకంలో ప్రవేశిస్తారు."** ***(ఖుర్ఆన్ 40 : 60)***

https://teluguislam.net

# 23

# ముగింపు

యూదులు, క్రైస్తవుల్లోని వారెవరైనా ఇస్లాం స్వీకరిస్తే వారికి రెండింతల పుణ్యం ఉంటుందని ప్రవక్త ముహమ్మద్ (సఅసం) చెప్పారు. ఒకటి: తమ సనాతన ధర్మాన్ని సత్యబద్ధంగా ఆచరించినందుకు. రెండు: సత్య ధర్మమైన ఇస్లాంను స్వచ్ఛమైన మనసుతో స్వీకరించినందుకు.



## క్రైస్తవులు ఇకనైనా తమ అసత్య విశ్వాసాలు మానుకొని అల్లాహ్ వైపునకు మరలి రావాలి

వారు (క్రైస్తవులు) అల్లాహ్ వైపునకు మరలరా? క్షమాపణ కోసం ఆయన్ని వేడుకోరా? అల్లాహ్ అపారంగా క్షమించేవాడు, అమితంగా కరుణించేవాడు కూడా. *(ఖుర్ఆన్ 5 : 74)*

## అల్లాహ్ ఆప్యాయంగా అందరినీ ఇలా పిలుస్తున్నాడు:

ఒకవేళ ఈ గ్రంథవహులే (యూదులు, క్రైస్తవులే) గనక విశ్వసించి, భయభక్తులతో కూడుకున్న (తఖ్వా) విధానాన్ని అవలంబించినట్లయితే, మేము వారి పాపాలన్నింటినీ వారి నుంచి దూరంచేసి, సుఖ సౌఖ్యాలతో కూడుకున్న స్వర్గవనాలలో వారికి తప్పకుండా ప్రవేశం కల్పిస్తాము. *(ఖుర్ఆన్ 5 : 65)*

## వారి మృదుత్వం ముహమ్మద్ (స) పై విశ్వాసంగా మారితే ఎంత బావుండు!

యూదులలో అసూయాద్వేషాలు అధికం. వారు నిత్యం సత్యం పట్ల వైముఖ్య ధోరణిని ప్రదర్శిస్తారు. అహంకారంతో మత ప్రబోధకు

https://teluguislam.net

లను, విద్వాంసులను అగౌరవపరుస్తారు. అందుకే దైవప్రవక్తల్ని సయితం ధిక్కరించే, హతమార్చే ప్రవృత్తి వారిలో ప్రబలింది. ఆఖరికి వారు అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం)ను సయితం హత్య చేసేందుకు అనేకసార్లు కుట్రపన్నారు. ఆయన (స)కు చేతబడి చేశారు. రకరకాలుగా ఆయన (స) లక్ష్యానికి అవరోధం కల్పించే నీచ ప్రయత్నాలు చేశారు. ఈ విషయంలో ముష్రిక్కులు కూడా దాదాపు ఇదేవిధంగా వ్యవహరించారు.

కాని ఇందుకు భిన్నంగా క్రైస్తవుల్లోని మతాచార్యులలో ధర్మ జ్ఞానంతో పాటు వినయ వినమ్రతలు కనబడుతాయి. ఎవరయినా మీ కుడి చెంపపై కొడితే వారికి ఎడమ చెంపను అప్పజెప్పండి అని వారి గ్రంథాలలో లిఖించబడి ఉంది. అంటే జగడాలకు, తగవులకు దూరంగా ఉండమని భావం. ఈ కారణంగా క్రైస్తవులు ముస్లింల పాలిట యూదులకన్నా చాలా దగ్గరివారు. మరెవరో కాదు, దివ్య ఖుర్ఆన్ స్వయంగా దీని గురించి సాక్ష్యం చెప్పింది:

**విశ్వాసుల (ముస్లింల) పట్ల శత్రుత్వంలో అందరి కన్నా ఎక్కువగా కరడుగట్టినవారు యూదులు మరియు ముష్రిక్కులని నీవు తెలుసుకుంటావు. ఇక విశ్వాసుల (ముస్లింల)తో స్నేహం విషయానికి వస్తే, "మేము సహాయకులం (నసారా



లేక క్రైస్తవులం)" అని చెప్పుకునే వారిని నీవు ఎక్కువ సన్నిహితులుగా చూస్తావు. ఎందుకంటే వారిలో పండితులు, భవ బంధాలకు దూరంగా ఉండే మతాచార్యులు ఉన్నారు. ఇంకో విషయం ఏమిటంటే వారు అహంకారం చూపరు.**

***(ఖుర్ఆన్ 5 : 82)***

కేవలం మృదుత్వం, సాన్నిహిత్యం ఉంటే లాభం లేదు కదా?! పరలోక పరీక్షలో నెగ్గటానికి విశ్వాసం కావాలి. అల్లాహ్‌పై విశ్వాసం, అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (స)పై విశ్వాసం, అల్లాహ్ ప్రవక్తలపై విశ్వాసం, అల్లాహ్ గ్రంథాలపై విశ్వాసం, యేసు ప్రవక్త కేవలం ఒక ప్రవక్త మాత్రమే, ఆయన దేవుడు కారు అన్న విశ్వాసం- క్రైస్తవుల మంచితనానికి ఈ నికార్సయిన విశ్వాసాలు తోడైతే అంతిమ దైవప్రవక్త (స) వీరి గురించి ఇచ్చిన శుభవార్త తప్పక నిజం అవుతుంది. యూదులు, క్రైస్తవుల్లో నుంచి ఎవరైనా ఇస్లాం స్వీకరిస్తే వారికి రెండింతల పుణ్యం ఉంటుందని ప్రవక్త ముహమ్మద్ (సఅసం) చెప్పారు. ఒకటి: తమ సనాతన ధర్మాన్ని సత్యబద్ధంగా ఆచరించినందుకు. రెండు: సత్య ధర్మమైన ఇస్లాంను స్వచ్ఛమైన మనసుతో స్వీకరించినందుకు.

https://teluguislam.net